నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

శనివారం | 08 మార్చి 2025 | www.navatelangana.com

రోడ్డు ప్రమాదంలో టిఎస్ఎస్‌పి అసిస్టెంట్ కమాండెంట్ మృతి

డ్రైవర్‌కు తీవ్ర గాయాలు







నవతెలంగాణ-కొండపాక : కొండపాక మండలం కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్న కిస్టాపూర్ క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో టిఎస్ఎస్‌పి అసిస్టెంట్ కమాండెంట్ జవహర్ లాల్ మృతి చెందగా కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. టి ఎస్ ఎస్ పి అసిస్టెంట్ కమాండెంట్ జవహర్ లాల్ ఇన్నోవా కారులో కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా కారు అదుపుతప్పి చిన్న కిష్టాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఇనుప బోర్డుకు ఢీ కొట్టింది .దాంతో కారులో ఉన్న జవహర్లాల్ తోపాటు కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆర్ వి ఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ జవహర్ లాల్ మృతి చెందాడు .కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కుకునూరు పల్లి ఎస్ఐ తెలిపారు.

నూతన ఎస్పీగా పారితోష్ పంకజ్

నార్కొటిక్ ఎస్పీగా రూపేష్ బదిలీ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి : రాష్ట్రంలో పలువురు ఐపీఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సంగారెడ్డి జిల్లా నూతన ఎస్పీగా పారితోష్ పంకజ్ ను నియమించారు. 2020 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందన పంకజ్ కొత్తగూడెం ఓఎస్డీగా పనిచేశారు. బదిలీల్లో భాగంగా ఆయన సంగారెడ్డి ఎస్పీగా రానున్నారు. ఇప్పటి వరకు జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వహించిన చెన్నూరు రూపేష్‌ను యాంటీ నార్కోటిక్ విభాగం ఎస్పీగా ప్రభుత్వం బదిలీ చేసింది. బదిలీపై వెళ్లనున్న రూపేష్ 2023 అక్టోబర్ 13న సంగారెడ్డి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో జిల్లాలో శాంత్రిభద్రత పరిరక్షణ కోసం కృషి చేశానని పేర్కొన్నారు. ఇంత కాలం ఇక్కడ పనచేయడం సంతృప్తినిచ్చిందన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణాపై కేంద్రీకరించి పని చేశామన్నారు. అంతరాష్ట్ర సరిహద్దు జిల్లాగా ఉన్న సంగారెడ్డికి మారక ద్రవ్యాల రవాణాను అరికట్టడం కోసం కృషి చేశానని తెలిపారు.

మహిళా సాధికారతకు



చదువే ప్రధానం

- మహిళల రక్షణకు చట్టాలున్నా అమలు అంతంతే
- విద్య, రాజకీయాల్లో అవకాశాలు పెరగాలి
- సోలార్ ప్లాంట్స్, బస్సుల నిర్వహణ బాధ్యతల్లోకి
- పొదుపు... చిరు వ్యాపారాల్లో రాణిస్తున్న మహిళలు
- ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థల్లో పోష్ చట్టం గురించి అవగహన పెంచాలి
- ఆకతాయిల వేధింపుల పట్ల షీ టీమ్స్ నిఘా
- మహిళల సమానత్వం ఇంటి నుండే మొదలవ్వాలి: వల్లూరు క్రాంతి, కలెక్టర్
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"మహిళలను అంధకారంలోను..తెర చాటున ఉంచేసి...మీరు మాత్రమే ముందుకు నాడవాలనుకోవడం వృథా ప్రయాసే. అదెప్పటికీ జరగదు" అని బ్రిటన్‌లో పుట్టి భారత్‌లో మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన సంస్కర్త 'సిస్టర్ నివేదిత' చెప్పిన మాటలు అక్షర సత్యం. సమాజ గమనాన్ని పరిశీలిస్తే సాధిస్తున్న ప్రగతిలో మహిళల పాత్ర లేనిదేదీ లేదు. ఒకనాడు బానిసకే బానసగా చూడబడిన మహిళలు రాణులుగా రాణిస్తున్నారు. వారు రాణించని రంగమంటూ లేదంటే అతిశయోక్తికాదు. సావిత్రీబాయపూలె మొదలు అనేక మంది సంఘ సంస్కర్తల కృషి, మహిళా ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా అనేక హక్కులు, అవకాశాలు సాధించుకోబడుతున్నాయి. ఒక్కొక్కరు గా మొదలై సమూహాలుగా ఎదుగుతున్నారు. అయితే వంద శాతం మహిళా సాధికారత సాధించాలంటే చదువే ప్రధానం. చాందస బావజాలానికి తిరగి జీవం పోస్తున్న సనాతన వాదులు మహిళలను చదువుకు దూరం చేసే పన్నాగాలు పన్నుతున్నారు. సామాజిక, కట్టుబాట్లు, సాంప్రదాయాలు, సనాతనం పేరట మహిళలను వంటింటికే పరిమితం చేసే కుట్రలకు ఆజ్యం పోస్తున్నారు.

మహిళలు కొన్ని రంగాల్లో ఇప్పటికే ముందడుగు వేశారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. వ్యాపార, ఆర్థిక, రాజకీయాల్లోనూ తమదైన వాటాను దక్కించుకునే దిశగా సాగుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పాఠశాల నుంచ ఉన్నత చదువుల్లో ఉంటున్న విద్యార్థుల్లో బాలికల శాతం సగానికి మించే ఉంటుంది. సంక్షేమ హాస్టళ్ల, గురుకులాలు, మోడల్ స్కూల్స్, కస్తూర్బా పాఠశాలల వల్ల బాలికలు చదువుల వైపు పెద్ద ఎత్తున వస్తున్నారు. అయితే ఇంటర్ తర్వాత ఉన్నత చదువుల్లో మాత్రం తగ్గిపోతున్నారు. పెళ్లిళ్ల, ఆడపిల్లవు కధా ఇంటర్ వరకు చాలు అనే ధోరణి వల్ల ఉన్నత చదువుల్లోకి వెళ్లలేకపోతున్నారు. ఉద్యోగ రిత్య కూడా పోలీస్ శాఖలో సైతం మహిళలు రిక్రూట్‌మెంట్ పెరుగుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఐఎఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు జిల్లా డివిజన్ మండల స్థాయి అధికారులుగా మహిళల సంఖ్య భారీగానే ఉన్నది. శ్రామిక మహిళగా అనేక ఉపాధి అవకాశాల్లో ఉంటున్నారు. వ్యవసాయం, నిర్మాణ రంగమే కాకుండా ఆటో డ్రైవర్లుగా సైతం పనిచేయగల్గుతున్నారు. ఇక రాజకీయంగా చూస్తే ఉమ్మడి మెదక్ జిల్లాలో 1516 గ్రామ పంచాయతీల్లో సగం మంది మహిళా సర్పంచ్‌లున్నారు. మూడు జిల్లా పరషత్‌లకూ చైర్‌పర్సన్‌గాలుగా చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్లు సైతం సగం మంది ఉన్నారు. స్వయం సహాయక పొదుపు సంఘాల ద్వారా ఆర్థిక, వ్యాపార కార్యకలాపాల్లోనూ మహిళలు రాణిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 49541 మహిళా పొదుపు సంఘాలుండగా వీటిల్లో 523523 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 వేల మంది మహిళా ఉద్యోగులున్నారు. అయితే ఇది వంద శాతం మహిళా సాధికారతను సాధించేందుకు సరిపోదు. ఇంకా అనేక రంగాల్లో మహిళలు ముందడుగు వేయాలి. అందుకు పాలకులు, పౌర సమాజం సైతం దోహదపడాలని మహిళలు కోరుతున్నారు.

ఆర్థిక, వ్యాపార పరంగా

చిరు వ్యాపారాలే కాదు రోజువారి కూలీ పనులు, ఉద్యోగం, ఉపాధి వంటి అనేక రంగాల్లో మహిళలు రాణిస్తున్నందున ఆర్థిక ప్రగతిలో వారి వాటా సంహభాగానకి చేరింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 5.23 లక్షల మంది మహిళలు సెల్ప్ హెల్ప్ గ్రూపుల్లో ఉండి రూ.1500 కోట్ల మేరకు బ్యాంకు రుణాలు పొంది ఉపాధి, వ్యాపార కార్యక్రమాలు సాగిస్తున్నారు. వంద శాతం రుణాల రివకరీ ఉందంటే మహిళల ఆర్థికలావాదేవీల్లో ఎంతగా రాణిస్తున్నారో అర్థమవుతోంది. సంగారెడ్డి జిల్లాలో 4200 మంది మహిళా ఉద్యోగులున్నారు. వీరంతా వారి కుటుంబ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మిగతా రెండు జిల్లాల్లోనూ వేలాది మంధి మహిళా ఉద్యోగులున్నారు. ఉత్పత్తితో పాటు వ్యాపార రంగంలోనూ రాణిస్తున్నారు. బీడీ పరిశ్రమలో 50 వేల మంది మహిళలున్నారు. గ్రామీణ వ్యవసాయ పనుల్లో నాట్లు కోతలు, ఇతర పనుల్లో వాళ్లే ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సహంతో ఆర్టీసీలో అద్దె బస్సుల నిర్వహణలోనూ పొదుపు సంఘాల మహిళలకు అవకాశం ఏర్పడింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 8 డిపోల్లోనూ మహిళలకు ఎలక్ట్రికల్ బస్సుల కోసం బ్యాంకు రుణాలివ్వనున్నారు. అదే విధంగా మూడు జిల్లాల్లో మహిళా సంఘాలకు 18 సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు చేసేందుకు రుణాలు పొందే కార్యక్రమం కూడా చేపట్టారు ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల, గురుకులాల విద్యార్థులకు దుస్తులు కుట్టే పనులు, పాఠశాలల్లో అభివృద్ధి పనుల్లోనూ మహిళలు రాణిస్తున్నారు.

చట్టాలున్నా అమలు అంతంతే

మహిళల రక్షణ కోసం అనేక చట్టాలున్నాయి. అవకాశాలూ కల్పించబబడ్డాయి. అయితే వాటిని అమలు చేయకపోవడంతో మహిళల రక్షణ ప్రశ్నార్థకంగా మారింది. శ్రమలో ఉపాధి, ఉద్యోగాల్లో మహిళల సంఖ్య గణనీయంగా పెరిగింది పన ప్రదేశాల్లో మహిళల పట్ల లైంగింక వేధింపులు పెరిగాయి. వాటిని అరి కటేటందుకు చట్టాలున్నా అవగహన కల్పంచబడట్లేదు. పని ప్రదేశాల్లో మహిళల పట్ల లైంగిక వేధింపుల నివారణ చట్టం(పోష్) 2013 ప్రకారం శారీరక సంబంధం, లైంగింక ప్రేరేపిత చర్యలు, అసభ్యకర మాటలు, అశ్లీల చిత్రాలు, సంభాషణల వంటివి నేరంగా భావించి చర్యలు తీసుకోవాలి. ఇందు కోసం లోకల్ కంప్లైంట్ కమిటీ (ఎసీసీ) పని చేయాలి. పది మంది మహిళల కంటే ఎక్కువ పని చేసే ప్రభుత్వ ప్రయివేట్ సంస్థల్లో ఎలోసీసీలు వేయాలి. వాటి గురంచి అవగహన కల్పించాల. జల్లా కేంద్రాల్లో పది మందితో కమిటీ, పని ప్రదేశాల్లో అయతే 6 గురితో కమిటీ వేయాలి. అదనపు కలెక్టర్ చైర్‌పర్సన్‌గా సభ్యులుగా న్యాయవాది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులుండాలి. అయితే జల్లా కేంద్రాల్లో మాత్రమే కమిటీలు వేశారు. డివిజన్, మండల కేంద్రాల్లో కమిటీ ఏర్పాటు, అవగహనా కార్యక్రమాలు చాలా పరిమితంగానే ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో పరిశ్రమలు, విద్యా సంస్థలున్నాయి. అక్కడ మహిళలు పనిచేస్తున్నా ఎలోసీసీల్లేవు. అదే విధంగా బాలికలు, మహిళలను లైంగికంగా వేధించే ఆకతాయలను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్స్ పని చేస్తున్నాయి అవి డివిజన్ స్థాయిలోనే యాక్టీవ్ పాత్ర పోషస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో సిబ్బంది లేకపోవడం వల్ల విస్తరించలేకపోతున్నారు.

మహిళల సమానత్వం ఇంటి నుంచే మొదలవ్వాలి

: వల్లూరు క్రాంతి, జిల్లా కలెక్టర్, సంగారెడ్డి

సమాజంలో మహిళల సమానత్వం అనేది మన ఇంట నుండే ప్రారంభం కావాల. ఇంట్లో మగ పిల్లలను, ఆడ పిల్లలను సమానంగా చూడాలి. మహిళా సాధికారతకు చదువే ప్రధాన ఆధారం. అన్ని రంగాల్లో మహిళలు పురుగోమించేలా చేయడమే ప్రభుత్వాల సంకల్పం. అప్పుడే అసలైన అభివృద్ధి సాధ్యం. విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలి. ప్రభుత్వ ప్రయివేట్ రంగాల్లో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలి. అమ్మాయిల చదువు ఆ కుటుంబానిక వెలుగునిస్తుంది. కేజీబీవీ, గురుకులాలు, వసతి గృహాల్లో చదువుతున్న బాలికల భవిష్యత్ కోసం ప్రత్యేక అవగహనా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి కొనసాగుతోంది. ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారి సంఖ్య ఇంకా పెరగాలి. పని చేసే ప్రదేశాల్లో మహిళలకు సరైన గౌరవం, భద్రత కల్పించాల్సిన అవసరముంది. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందిస్తుంది. గర్భిణీ, బాలింతలకు సరైన పోషకాహారం అందించాల్సిన అవసరముంది. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అనేక రకాల ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తుంది. మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, విద్య, ఆరోగ్యం వంటి ఆంశాల్లో మహిళలకు ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు.

పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు తక్షణమే ఇవ్వాలి

ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా

నవతెలంగాణ-సదాశివపేట



మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలల నుంచి జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని.. వెంటనే వారికి జీతాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వ ర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించి ఎంపీడీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మా ట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలల నుంచి జీతాలు రాలేద ని.. దాంతో వారి కుటుంబ పోషణ ఎలా గడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి జీవనం సాగిస్తున్నారన్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తా మని హెచ్చరించారు. ఎండలు ఎక్కువ ఉన్న గ్రామాల్లో ఒక పూట మాత్రమే పని చేయించాలన్నారు. ప్రతీ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం నుంచే ఇన్సూరెన్స్ చేయించాలని ఎంపీడీఓకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్, సదాశివపేట గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు శేఖర్, సంజీవులు, రాములు, శివయ్య, రాజు, ముస్తాక్, జనార్ధన్ రెడ్డి, మొగులయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



వటపల్లి : స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51ని సవరణ చేస్తూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. 11వ పీఆర్సీని ప్రకటించిన విధంగా జీవో 60 ప్రకారం పంచాయతీ కార్మికుల వేతనా లను అందజేయాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఇన్చార్జ్ ఎంపీడీవో అంజయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, యాదయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



నారాయణఖేడ్‌రూరల్ : నారాయ ణఖేడ్ ఆర్డీవో కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. పెరిగి న ధరలకు అనుగుణంగా వేతనం లేకపోవడంతో.. కార్మికులకు కుటుం బం పోషణ భారమవుతున్నదన్నారు. అధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికులకు రూ.18 వేల జీతం చేస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని.. ఇప్ప టివరకు ఆ హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. కార్మికులు మరణిస్తే వారికి మట్టి ఖర్చులు రూ.50,000 ఇవ్వాలని, అలాగే వయసు రీత్యా కార్మికులను తొలగిస్తే గ్రామసభ పెట్టి తీర్మానం చేసి ఆ కుటుంబంలో ఉద్యోగం వర్తింప చేయాలన్నారు.కొన్ని గ్రామాల్లో కార్యదర్శులు విధులకు సక్రమంగా హాజర ఎకాకుండా కారోబార్ వ్యవస్థ కొనసాగిస్తున్నారని..దాంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొన్ని గ్రామపంచాయతీలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆన్లైన్ నుండి పేరు తీసివేయడం జరుగుతుందని, దీంతో కొంతమంది మన స్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి కార్మికులకు ప్రతినెలా వేతనాలు చెల్లించాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ లను నెరవేర్చాలన్నారు. లేనియెడల సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులను ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సతీష్ శివరాజ్ కార్మికులు 'బాలప్ప, నర్సింలు, ఎల్లయ్య సంజీవులు, అంజయ్య, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల భిక్షాటన



నవతెలంగాణ -వెల్దుర్తి

గత మూడు నెలల నుంచి వేతనాలు అందక అర్థాకలితో అలమటిస్తూ పూట గడవక పస్తులు ఉంటున్నామని మాసాయిపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జిపి కార్మికులు మాకు భిక్షం వేయాలంటూ కటౌట్లను మెడలో వేసుకొని వాడవాడల తిరుగుతూ భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత మూడు నెలల నుంచి వేతనాలు రాక ఉపవాసంతో ఇప్పటివరకు గ్రామాన్ని శుభ్రపరుస్తూ వచ్చామన్నారు. ఇంటిల్లిపాదలం డబ్బులు లేక నిత్యావసర వస్తువులు కొనలేక పూట గడవక పస్తులు ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ అధికారులు మా బతుకుల గురించి పై అధికారులకు సమాచారం చేరవేసి ప్రభుత్వం వెంటనే జీతాలు వేసి మమ్ములను ఆదుకోవాలని కోరారు.

కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి

- 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు సవరించి ఫైనల్ జీవోలు ఇవ్వాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్
- కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-సంగారెడ్డి

పెరిగిన ధరల అనుగుణంగా కనీస వేతనం 26,000 రూ ఇవ్వాలని, 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు సవరించి ఫైనల్ జీవోలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. ఈ కాలంలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ద్రవోల్బణం సగటున 6శాతం ఉందన్నారు. ఇతర వినియోగ వస్తువుల అవసంాలు, ఖర్చులు అదనంగా ఉంటున్నాయి. వీటిని పరిగణలోకి తీసుకొని 15వ ఐఎల్సి తీర్మానం, అక్రాయిడ్ ఫార్ములా, 1992 సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా లెక్కించి వేతనాలు నిర్ణయించాలన్నారు. గత ప్రభుత్వ కాలంలో 2021 జూన్ మాసంలో 5 రంగాల షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతనాలు సవరిస్తూ ఫైనల్ నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగింది అని గుర్తు చేశారు.ఇందులో జీవోఎంఎస్ నెం.21 సెక్యూరిటీ సర్వీసెస్, జీఓ నెం.22 కన్స్ట్రక్షన్ అండ్‌మెయింటెనెన్స్ ఆఫ్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ఆపరేషన్స్, జీఓ నెం. 23 స్టోన్ బ్రేకింగ్, జీఓ నెం.24 ప్రాజెక్టులు, డ్యామ్స్ మొదలైనవి, జీఓ నెం.25 ప్రైవేట్ మోటార్ ట్రాన్స్పోర్ట్ రంగాల్లో కనీస వేతనం అన్ స్కిల్డ్ వర్కరు రూ.18,019లకు, మాగ్జిమం హైలీస్కిల్డ్ వర్కర్కు రూ.39,837లుగా నిర్ణయించారు. కరువు భత్యం పాయింట్ల యొక్క రేట్లు కూడా అన్స్కిల్డ్ వర్కర్ రూ.12లు, హైలీస్కిల్కు రూ.26.55 ప్రతిపాదించారు. వీటికి యాజమాన్య సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయన్నారు. గత ప్రభుత్వం కూడా యాజమాన్యాల ఒత్తిడికి లొంగి గెజిట్ చేయకుండా కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. వీటి ఆధారంగా అన్ని రంగాల యొక్క నీస వేతనాలు సవరించాల్సి ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కానీ 2023 డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనీస వేతనాల సవరణ విషయంలో తొందరపాట ప్రదర్శించిందన్నారు. నెల రోజులు తిరగకముందే 2024 జనవరి 29న అన్ని షెడ్యూల్ ఎంప్లాయిమెంటుకు డ్రాఫ్ట్ జీఓలు నెం.51 నుండి 123 వరకు జీఓలు జారీ చేసిందన్నారు. వీటిలో వేతనాలు పెంచలేదు. గత జీవోలోని బేసిక్కు విడిఏ పాయింట్ల రేట్లకు కలిపి కొత్త బేసిక్‌గా నిర్ణయించారు. దీనివల్ల కార్మికులకు వేతనాలు ఒక్కరూపాయి కూడా పెరిగింది లేదన్నారు పైగా గత ప్రభుత్వం 2021లో పెంచిన వేతనం కన్నా తక్కువ నిర్ణయించడం జరిగిందన్నారు 2024 జనవరిలో ఇచ్చిన జీఓలలో వేతనాలు విడిచి పాయింట్లు 1501 వద్ద బేసిక్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ రూ.11,325లుగా ఉంది. 2021లో ఇచ్చిన ఫైనల్ నోటిఫికేషన్స్ ప్రకారం రూ.16,019లు ఉంది. 4 సంవత్సరాల తర్వాత ప్రస్తుత ప్రభుత్వం తగ్గించి నిర్ణయించడం జరిగిందన్నారు. అదేవిధంగా సెక్యూరిటీ సర్వీసెస్కు రూ.11,952లు, కన్స్ట్రక్షన్ రంగానికి రూ.11,325లు, స్టోన్ బ్రేకింగ్ రూ.10,717లుగా నిర్ణయించారు. విడిపి పాయింట్లు 1501 వద్ద 2021 సంవత్సరంలో ఇచ్చిన నోటిఫికేషన్స్ కన్నా మూడు సంవత్సరాల తర్వాత 2024 జనవరిలో సరాసరి 6-7 వేలు తగ్గించి ఇవ్వడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. మల్లేష్ ,జి.సాయిలు నాయకులు కే.రాజయ్య, పి.బాగారెడ్డి, యాదగిరి, ప్రవీణ్, కొండల్ రెడ్డి, ప్రసన్న రావు, సురేష్, తలారిశ్రీనివాస్, రాందాస్, రమేష్, రాములు, భీమ్ రెడ్డి, శివ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

- కందిలో మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి జయరాజు

నవతెలంగాణ-కంది



ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. జయరాజు డిమాండ్ చేశారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్దనూరు గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలను తెల్సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారన్నారు. గత ఏడాదిగా గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదన్నారు. క్రషర్లకు సంబంధించిన భారీ వాహనాలు తిరుగుతుండడంతో.. గ్రామంలో పైపులు పగిలిపోయి లీకేజీలు ఎక్కువ అయ్యాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నీటి ఎద్దడిని పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నర్సరీని పెంచడం వలన పాములు, తేళ్ల స్కూళ్లలోకి వస్తున్నాయని, పిల్లలకు ప్రమాదం జరిగే పరిస్థితి ఉందన్నారు. ఆ నర్సరీని ఇతర చోటికి మార్చాలన్నారు. గ్రామ పరిధిలో సుమారుగా 10 క్రషర్లు వేయడంతో క్రషర్ బ్లాస్టింగ్ అయినప్పుడల్లా మందు పొడరు, దుమ్ము ధూళి ఎగిసిపడి గ్రామాల్లో ఇండ్లపైన పడుతున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. క్రషర్ బ్లాస్టింగ్ వలన ఎగిరి పడు తున్న రాళ్ల చెరువుల్లో పడుతుండడంతో.. మత్స్యకారులు చెరువుల్లోకి దిగలేదని దుస్థితి నెలకొన్నదన్నారు. క్రషర్ యాజమాన్యాలు చెరువులు కుంటలను ఆక్రమిస్తుంటే ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ఇకనైనా అధికారులు చెరువు కుంటలను స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సిములు, మండల కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు శేఖర్, నరసింహులు, రత్నయ్య, శంకరయ్య, నాగేష్, రాములమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైకిలింగ్ పోటీలకు గౌరవెల్లి విద్యార్థులు

నవతెలంగాణ-అక్కన్నపేట



రంగారెడ్డి జిల్లా కోహెడలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో జరిగే తొమ్మిదవ రాష్ట్రస్థాయి మౌంటెన్ బైక్ సైకిలింగ్ పోటీలకు గౌరవెల్లి పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయమ విద్య ఉపాధ్యాయులు జంగపల్లి వెంకట నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు.. ఎంపికైన వారిలో జంగపల్లి రేణుక, అప్పాల రక్షిత, బైరి ప్రణయ్, జంగపల్లి హర్షవర్ధన్, మారబోయిన సాత్విక్, బైరీ సాయిచరణ్, నూనె సంజయ్ లు ఉన్నారన్నారు. ఎంపికైన పై విద్యార్థులను రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, సైకిలింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతల జ్యోతితో పాటుగా ఉపాధ్యాయ బృందం రామన్ బాబు కృష్ణకుమారి చంద్రారెడ్డి, ఆడెపు శ్రీనివాస్, వెంకటరామిరెడ్డి, ఏవిఆర్, గుగులోతు శంకర్ , రైసా నస్రిన్ చందా మంజు,మామిడి రమాదేవి, తదితరులు అభినందించారు.

వ్యవసాయానికి కోతల్లేకుండా విద్యుత్ ఇవ్వాలి

- వేలాడుతున్న వైర్లు సరి చేయాలి
- రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు
- విద్యుత్ ఎస్ఈకి వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



వ్యవసాయానికి విద్యుత్ కోతలు అరికట్టాలని, వేలాడు తున్న వైర్లు సరి చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనాథ్‌కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. జిల్లా వ్యవసాయానికి విద్యుత్ కోతలు అరికట్టి నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కరెంట్ కోతలతో కొండాపూర్, సంగారెడ్డి కంది, సదాశివపేట్, పుల్కల్, చౌటకూర్, హత్నూర మండలాల్లో బోర్ మోటార్లు కాలిపోయి, పంటలు ఎండిపోతున్నాయన్నారు. దాంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై అదనపు భారం పడుతున్నద న్నారు. అనేక చోట్ల విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని వాటిని సరి చేయాలన్నారు. మండలాల్లో విద్యుత్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. కాగా విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామని ఎస్ఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు అధ్యక్షులు రాజయ్య, నాయకులు శ్రీనివాస్,మాణిక్ రెడ్డి, అశోక్, రామకృష్ణ పాల్గొన్నారు.

మహిళలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ఉద్యోగ భద్రత కల్పించాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

మహిళలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ఉద్యోగ భద్రత కల్పించాలని మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు ఆశాలత, పద్మశీలు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పటాన్‌చెరు పట్టణంలోని శ్రామికభవన్‌లో సీఐటీయూ, మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో వారు మాట్లాడుతూ.. మహిళలకు సమాన హక్కులు కల్పిం చాలన్నారు. మహిళల పట్ల అనేక దాడులు జరుగుతున్నా.. రాష్ట్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయ్యిందని ఆరోపించారు. పరిశ్రమల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు రంగాల్లో పనిచేస్తున్న ఆశ, అంగన్వాడీ, మున్సిపల్, బిఓఏ అనేక రంగాల్లో వేలాదిమంది మహిళా కార్మికులు పనిచేస్తున్నారని వారిపై రోజురోజుకు దాడులు పెరిగిపోతు న్నాయని వాపోయారు. మహిళా కార్మికులకు సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని, మహిళలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలను ఎక్కడా అమలు చేయడం లేదని, ఎన్నికల్లో మహిళల ఓట్లతో పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. పని ప్రదేశాల్లో కూడా మహిళల పట్ల అనేక దాడులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి పథకం, మహిళలకు చేయూతనిచ్చే విధంగా పకడ్బందీగా అమలు చేయాల న్నారు. జగిత్యాల్లో ఆశా వర్కర్ పట్ల జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని, వాటిని రక్షించాల్సిబాధ్యత పూర్తిగా ప్రభుత్వం తీసుకోవాలని, భవిష్యత్తులో మహిళల పట్ల జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ సంఘం నాయకురాలు లలిత, సునీత, హైమావతి, వీరమని, శ్యామల మహిళలు పాల్గొన్నారు.

లైంగిక దాడి నిందితుడిని కఠినంగా శిక్షించాలి





నవతెలంగాణ-సంగారెడ్డి

దళిత ఆశా వర్కర్ పై లైంగికదాడి జరిగి వారం రోజులు గడిచినప్పటికీ పోలీసులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని.. తక్షణమే నిందితున్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, జిల్లా కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సుందరయ్య భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. జగిత్యాల జిల్లా రాయికల్‌లో దళిత ఆశావర్కర్ గత నెల 27న శివరాత్రి రోజు డ్యూటీ పూర్తిచేసుకొని ఇంటకి తిరిగి వెళ్తుండగా.. ఓ వ్యక్తి బెదిరించి లైంగికదాడికి పాల్పడ్డాడన్నారు. ఘటన జరిగి వారం రోజులవు తున్నప్పటికి పోలీసులు ఇప్పటి వరకు అరెస్టు చేయలేదన్నారు. తక్షణమే నిందితునిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలను సహించవద్దన్నారు. దళిత ఆశా వర్కర్‌కు మెరుగైన వైద్యం చేయించాలని, నిందితుడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేసి ఆమె కుటుంబానికి పరిహారం అందజేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారుల మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలన్నారు. బాధితురాలికి సరైన వైద్యం అందించాలని, ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగం, ఇతర ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనను పౌర సమాజం తీవ్రంగా ఖండించాలన్నారు. ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలని కేవీపీఎస్.. ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : ఆశా వర్కర్ పై జరిగిన లైంగిక దాడిని నిరసిస్తూ..జహీరాబాద్‌లో దుండగుడి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈసందర్భంగా సీఐటీయూ సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ మాట్లాడుతూ.. మహిళలకు, మహిళా కార్మికులకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతోందన్నారు. దుండగుడిని పోలీసులు అరెస్టు చేసి శిక్షించకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. తక్షణమే దుండగుడిని శిక్షించి, ఆశావర్కర్‌ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులూ యశోద, శ్యామల, పూజ, చంటి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిలో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిదిలోని ప్రాథమికోన్నత పాఠశాల ఎర్రవల్లిలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా తమ బాధ్యతలను నిర్వర్తించారు. డీఈవోగా హర్షవర్ధన్, ఎంఈవోగా సిరి, ప్రధానోపాధ్యాయులుగా సలోమీ విధులు నిర్వర్తించారు.ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయులు విజయ, రామకృష్ణారెడ్డి, ఓంకార్ రాధాకృష్ణ, కనకారావు, సువర్ణ, అన్నపూర్ణ,కవిత, సంధ్యమనీషా తదితరులున్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
శనివారం | 08 మార్చి 2025 | www.navatelangana.com

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-వట్‌పల్లి



మండలంలోని గొర్రెకల్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యా యులైన వేళ పాఠశాల సిబ్బందితోపాటు మండల విద్యాధికారి విద్యార్థుల బోధన పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. తెలుగు ఉపాధ్యాయులుగా నాగేష్, ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా ప్రవళిక, మ్యాథమెటిక్స్ టీచరుగా సిహెచ్ ప్రవళిక, సైన్స్ టీచరుగా రోహిత్ వ్యవహరించారు. విద్యార్థులు చక్కగా బోధించారని ఉపాధ్యాయ సిబ్బంది ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోవిందరెడ్డి, ప్రథమ ఉపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయురాలు పరమేశ్వరి, సీఆర్పీ గోపిసింగ్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసవేతనం పెంచాలి

నవతెలంగాణ-జహీరాబాద్



పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని పెంచాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఐటయూ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముట్టడించారు. ఈ నిరసనలో మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలవుతున్న కనీస వేతనాలు పెరుగుతున్న ధరలతో సరిపోక కార్మికులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసం వేతనం రూ.26,000 పెంచాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. 11 ఏండ్లు అయినా కనీసం పాత జీవోల స్థానంలో కొత్త జీవోలను కూడా ఇవ్వడం లేదన్నారు. కేవలం ప్రభుత్వాలు పెట్టుబ డిదారులు, పారిశ్రామిక వేత్తల కోసం కార్మికులను మోసం చేయడం సిగ్గుచేటన్నారు. కార్మికులు ఉత్పత్తి చేస్తే ఉత్పత్తి జరుగుతుందని కార్మికులను కాదని పెద్దల కోసం పని చేయడం సరికాదన్నారు. వేతనాలు పెంచాకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులూ యల్లప్ప, యశోద, శ్యామల, కృష్ణ, గుండప్ప, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని రేజింతల్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ రాజశేఖర్, ఎండో సౌజన్య శుక్రవారం పరిశీలించారు. ఉపాధి పని ప్రదేశంలో పర్యటించి కూలీలతో మాట్లాడారు. ఉదయం పూటనే పనులు చేసుకోవాలని సూచించారు. కొలతల ప్రకారం కూలీలు చెల్లిస్తారని చెప్పారు. జాబ్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరు ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అరుణ జ్యోతి, గ్రామస్తులు, కూలీలు ఉన్నారు

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్యర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్‌రెడ్డి న్యాయవాదులందరితో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. అనం తరం కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో న్యాయమూర్తులు, మహిళ న్యాయవాదులు, మహిళ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర మాట్లాడుతూ.. పురుషుల కంటే మహి ళలు మానసికంగా చాలా ధైర్యవంతులన్నారు. మహిళలు తమ పిల్లల ను, కుటుం బాన్ని పోషించుకోవడానికి సమాజం నుంచి ఎదురయ్యే అనేక ఆటు పోట్లను తట్టుకొని ముందుకు సాగుతారన్నారు. ప్రతి మహిళ తను ఎదుగుతూ ఇతరులకు రోల్ మోడల్‌గా నిలవాలని, ఒక వృక్షం లాగా ఇతర మహిళలకు నీడ నివ్వాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మా ట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్య క్రమంలో సీనియసర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సూర్ రెడ్డి, అంబరీష్, రమేష్, అశోక్, ఆంజనేయులు, లలిత, మాధవి, వీర మహేందర్, నిజామోద్దీన్, జ్ఞానోబా, పెంటయ్య, రమాదేవి, వినోద్ కుమార్, విజయ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, మహిళ న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

'భగీరథ' కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, వేతనాలు పెంచుకుంటే పోరాటానికి సిద్ధం అవుతామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మిషన్ భగీరథ కార్మికుల జిల్లా కమిటీ సమావేశాన్ని సంగారెడ్డిలోని సుందరయ్య భవన్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జి. సాయిలు మాట్లాడుతూ.. కార్మికులు గత తొమ్మిదేండ్ల నుంచి పనిచేస్తున్నా కనీస వేతనం లేదన్నారు. ప్రతీ కుటుంబానికి మంచినీటి సరఫరా చేస్తూ ఆదుకుంటున్న కార్మికులకు నెలల తరబడి వేతనాలు అందడం లేదని.. దాంతో వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం వస్తే కనీస వేతనం అమలు చేస్తామని చెప్పినా.. నేటికి కార్మికులకు రూ.9000 నుండి రూ.11000 వరకు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. ఇప్పటికైనా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్, గుర్తింపు కార్డులు, సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, రాములు, కృష్ణ, వెంకటేష్, ప్రభాకర్, రాములు, సమేల్, నర్సింలు, సుదర్శన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'గీతం ఇండస్ట్రీ కాంక్లేవ్-2.0'



నవతెలంగాణ-పటాన్‌చెరు

పెరుగుతున్న ఆటోమేటెడ్ ప్రపంచంలో సందర్భోచితంగా ఉండటానికి నిరంతర నైపుణ్యాల పెంపుదల, పునఃనైపుణ్యాలతో పాటు మార్పును అందిపుచ్చుకోవడం తప్పనిసరని వర్ధమాన ఇంజనీర్లకు పరిశ్రమ నిపుణులు స్పష్టీకరించారు. పరిశ్రమ-విద్యాసంస్థల మధ్య అంతరాన్ని తగ్గించాలనే యోచనతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) 'గీతం ఇండస్ట్రీ కాంక్లేవ్-2.0'ను శుక్రవారం విజయవంతంగా నిర్వహించింది. ఈ సమావేశంలో ప్రముఖ పరిశ్రమల నాయకులు, యువ నిపుణులను ఒకచోట చేర్చడమే గాక, విద్యా సంస్థ-కార్పొరేట్ ప్రపంచం మధ్య అభి వృద్ధి చెందుతున్న బంధం మరింత బలపడేందుకు ప్రయత్నించింది. ఈ కాంక్లేవ్ ప్రారంభోత్సవంలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉన్నతాధికారి కె.విజయ్ దత్, ఎటిసెస్ట్ సహ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్య నిర్వహణాధికారి సీహెచ్. నెహ్రూ బాబు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. పరిశ్రమ-విద్యా సంబంధాలను బలోపేతం చేయవలసిన అవసరాన్ని విజయ్ నొక్కి చెబుతూ, అత్యాధునిక సాంకేతికతతో పనిచేస్తున్న యంత్రాలను వీక్షించేందుకు గాను గీతం విద్యార్థులు ఆర్డినెన్స్ ఫ్యాకర్టీని సందర్శించాలని ప్రోత్సహించారు. విద్యార్థులు మార్పును స్వీకరించాలని, వాస్తవ ప్రపంచ సమస్య పరిష్కార మనస్తత్వాన్ని అలవరచుకోవాలని నెహ్రూ సూచించారు. స్థిరమైన సంస్థలు నిర్మించడంలో పర్యావరణ, సామాజిక, పాలన (ఈఎస్జీ) సూత్రాల ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమ నిపుణులతో మూడు ప్యానెల్ చర్చలు జరిగాయి. ఆటోమేషన్ టు ఆగ్మెంటేషన్: మానవ-కేంద్రీకృత వ్యూహాలు, కృతిమ మేధస్సు (ఏఐ) ఆధారిత వాతావరణం అనే అంశంపై రాఘవేంద్ర అభిషేక్ (అడోబ్), శుభం త్రిపాఠి (అటోస్ సింటెల్), నెహ్రూ బాబు (ఎట్ నెస్ట్), ఆదిత్య ఉమాకాంత్ (వెరిజోన్) తమ దృక్పథాలను సదస్యులతో పంచుకు న్నారు. ఏఐ పరిశ్రమలను మారుస్తుంది కానీ, మానవ పాత్రలను భర్తీ చేయదని, ఆ మార్పును అందిపుచ్చుకోవడంలో విఫలమైన వారికి మాత్రమే కొంతమేర నష్టం చేకూర్చవచ్చన్నారు. వేగంగా మారుతున్న సాంకేతికత ప్రపంచంలో సందర్భోచితంగా ఉండాలని, మార్పును అందిపుచ్చుకునేలా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచిం చారు. ఇండస్ట్రీ 5.0: స్మార్ట్ తయారీ యుగంలో మానవ-కేంద్రీకృత ఆవిష్కరణ అనే అంశంపై కేసీ మోహన్ (ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ), అంకిత గుప్తా (కిర్లోస్కర్), సత్యపాల్ రెడ్డి గట్ల (లెన్స్ కార్ట్), వెంకటేష్ నరసింహన్ (సిలికాన్ ల్యాబ్స్), సి. వెంకట సాయి కిరణ్ (స్కైరూట్) తమ లోతైన అవగాహనను వెల్లడించారు. స్మార్ట్ తయారీలో మానవ-కేంద్రీకృత ఆవిష్కరణ యొక్క పాత్రతో పాటు అధునాతన సాంకేతి కతలను మానవ నైపుణ్యంతో ఏకీకృతం చేయాల్సిన ఆవశ్యకతను వారు నొక్కి చెప్పారు.సాంకేతిక నైపుణ్యాలకు మించి సామర్థ్యాలను పెంపొందించడం: విద్యను క్రియాశీలమైన పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మార్చడం అనే అంశంపై నిడమర్తి ప్రశాంత్ (అవేవా), ఇమ్మాన్యుయేల్ గోసుల (ఈపీఏఎం), సనా హుస్సేన్ (ఎస్ఏపీ), రాజేష్ యెండూరి (వియాప్లస్)లతో కూడిన ప్యానల్ చర్చించింది. పరిశ్రమ యొక్క నిరంతరం అభివృద్ధి చెందుతున్న డిమాండ్లను తీర్చడానికి పట్టభద్రుల్లో సాఫ్ట్‌స్కిల్స్, అనుకూలత, విమర్శనాత్మక ఆలోచనలను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతపై ఆలోచింపజేసేలా తమ అభిప్రా యాలను పంచుకున్నారు. తొలుత, గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు స్వాగతోపన్యాసంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. నిరంతరం నేర్చుకునేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామంటూ, పరిశ్రమ-విద్య మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో గీతం నిబద్ధతను ఆయన నొక్కి చెప్పారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. రామశాస్త్రి, సీజీసీ డైరెక్టర్ డాక్టర్ కె.మమత కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణ ంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో గీతం అంకితభావాన్ని వారు పునరుద్ఘాటించారు. ఇందులో పాల్గొన్న నిపుణులు తాజా పరిశ్రమధోరణులు,స్థిరమైన ఆవిష్కరణల భవిష్యత్తుపై లోతైన అవగాహన కల్పించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్. పి. రమేష్ అధ్యక్షతన మహిళా సాధికారత విభాగంఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా డాక్టర్. సౌజన్య (గైనకాలజిస్ట్-జోగిపేట- ప్రభుత్వ ఆసుపత్రి) డాక్టర్. దివ్య జ్యోతి (డెంటిస్ట్) హాజరయ్యారు.



- ఓవైపు కుటుంబ బాధ్యతలు
- మరోవైపు ఉద్యోగ బాధ్యతలు..
- అన్నింటా అతివలదే పైచేయి

నవతెలంగాణ-అమీన్‌పూర్

ఓ మహిళా మీకు సలామ్.. ఓవైపు కుటుంబ బాధ్యతలు.. మరోవైపు ఉద్యోగ బాధ్యతలు. పుట్టి భూమి మీదకు వచ్చిన నాటి నుంచి కాటిలో కట్టే కాలే వరకు మహిళా నిరంతర శ్రమజీవి. ఒక్కో చోట ఆమెది ఒక్కో పాత్ర. పాత్ర ఏదైనా జీవం పోసేది మాత్రం ఆ మహిళే.. చిన్నతనంలో కూతురిగా.. యవ్వనంలో ఇల్లాలిగా.. నడి వయస్సులో మాతృమూర్తిగా.. వృద్ధాప్యంలో బామ్మగా ఒక్కో వయస్సులో ఒక్కో పాత్రకు జీవం పోస్తూ బతుకు బండిని లాక్కురావడంలో అతివలదే కీలక పాత్ర. అందుకే ఆమెకు శతకోటి వందనాలు. అడుగుపెట్టిన ప్రతి రంగంలోనూ చరిత్ర సృష్టిస్తున్నారు. అవకాశాలు రాకపోయినా, అవమా నాలు ఎదురైనా.. ఎవరో వచ్చి సాయం చేస్తారని ఎదురు చూడడం లేదు. ఆకాశం, అవకాశాల్లో సగంగా అంటూ ముందంజలో దూసుకుపోతున్న స్త్రీమూర్తులెందరో. వంట గదికే 'ఆమె'ను అంకితం చేద్దామని చూస్తే అంతరిక్షంలో దూసుకెళ్లింది. వాకిలి దాటొద్దని ఆంక్షలు పెడితే ఆవలి హద్దులు దాటి అవనిని జయించింది. అణచివేత నుంచి ఆత్మవిశ్వాసం వైపు పయనించింది. వంటింటి నుంచి విశ్వా నికి ఎదిగింది. ఆమె ప్రస్థానం అంతా ఇంతా కాదు.. ఏ రంగ మైనా నేనే మేటి అని నిరూపించిన తెగువ, తెలివి ఆమెది. నేడు అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భగా 'స్పెషల్ స్టోరీ'.

అసలు మహిళా దినోత్సవం ఎలా మొదలయ్యిందంటే.. ఆనాటి ఇంగ్లాండ్ పారిశ్రామిక విప్లవంలో మొదటిసారిగా ఆమె గళం విప్పింది. ఆనాడు మొదలైన మహోజ్వల విప్లవం విశ్వమంతా విస్తరించింది. పురుషుల కన్నా తక్కువ వేతనంతో పనిచేస్తున్న తమకు కూడా సరైన వేతనం ఇవ్వాలని నిరసన వ్యక్తం చేసింది. కట్టుబాట్లను తెంచుకొని ఉద్యమబాట పట్టింది. వేలాది వస్త్ర పరిశ్రమల కార్మికులు అమెరికా న్యూయార్క్‌లోని రథ్గర్‌స్ట్రీట్ వద్ద 1908 మార్చి 8న పెద్దఎత్తున నిరసన చేపట్టారు. 8గంటల పని దినం, పురుషులతో సమాన వేతనం, సురక్షితమైన వాతావరణ పరిస్థితులు, లింగ , జాతి, ఆస్తి, అర్హతల బేధం లేకుండా ఓటుహక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా సాంధ్యంలో కదం తొక్కిన ఆ నాటి ఉద్యమం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఉద్యమ ప్రాధాన్యంగా 1911లో డెన్మార్క్ కోపెన్‌హెగెన్‌లో జరిగిన రెండో అంత ర్జాతీయ సోషలిస్ట్ మహిళల కాన్ఫరెన్స్‌లో మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాలని తీర్మా ంచారు. నాటి నుంచి అనేక దేశాలు మార్చి 8న అంతర్జాతీ య మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి.. మన దేశంలో మొదటి సారిగా 1943 మార్చి 8న ముంబైలో బొంబాయి సోవియట్ మిత్రమండలి మహిళా దినోత్సవాన్ని నిర్వహించింది.

కమిషనర్‌గానే కాదు.. కుటుంబ బాధ్యతలు మోస్తూ



మహిళలు అన్నిరంగాల్లోనూ రాణిస్తున్నారు. ఏ విష యంలోనూ వెనక్కి తగ్గడం లేదు. ప్రధానంగా ఆర్థికంగా ఎదిగేందుకు మహిళలు బాగా కష్టపడాలి. అప్పుడే మహి ళలకు సమా జంలో మంచి గుర్తింపు లభిస్తుంది. మా కార్యా లయంలో పనిచేసే మహిళలకు నాతో పాటు సమానంగా గౌరవిస్తూ ఎవరి బాధ్యతలు వారు నెరవేర్చేలా చూస్తున్నాం. ప్రభుత్వం నుంచి వచ్చే మహిళా రుణాల ద్వారా అమీన్‌పూర్ మున్సిపా ల్టీలోని మహిళా సంఘ సభ్యులకు స్త్రీ రుణాలు అందేలా చూస్తున్నాం. ఒకవైపు కుటుంబ బాధ్యత.. మరోవైపు మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతను నెరవేరుస్తూ ముందుకెళ్తున్నా.

– ఏ జ్యోతిరెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్

వంటింటికి పరిమితం కావొద్దు..



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నాతోటి మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. నేటి సమాజంలో ఆడపిల్లలు వంటింటికి పరిమితం కాకూ డదు. అన్నింట్లో ముందుండాలి. ప్రతి ఒక్క ఆడపిల్ల బాగా చదువుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలి. మహిళలకు అప్పుడే తగిన ప్రాధాన్యత ఉంటుంది. నేను ప్రధానంగా నా భర్త శ్రీనివాస్ గౌడ్ సహకారం ప్రోత్స లంతో నాకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవ డం ఎంతో సంతోషంగా ఉంది. మహిళా దినోత్సవం పురస్కరించుకొని గ్రామపం చాయతీగా ఉన్నప్పుడు బీరంగూడ శివాలయంపై భారీ ఎత్తున మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించా. మహి ళలు ధైర్యంతో ముందుండి నడవాలని అప్పుడే మహిళకు సరైన గుర్తింపు గౌరవం లభిస్తుంది. అమీన్‌పూర్‌లో అనేక మహిళా సంఘాలతో అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారికి ఉచిత శిక్షణ అందించి మహిళలు వాళ్లకాలపై వాళ్లు నిలబడేలా చేశా.

–కాట సుధారాణి,జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు

మహిళలు వాళ్ల కాళ్లపై నిలబడడం సంతోషకరం



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళలకు ప్రత్యేక శుభాకాంక్షలు. నేటి సమాజంలో అనేక సంఘటనలపై ఎప్పటికప్పుడు స్పంది స్తున్నా. ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అనేక పోరాటాలు, ధర్నాలు నిర్వహించాం. ప్రస్తుత సమా జంలో ఎంతోమంది ఆడవాళ్లు చదువుకుని ఉన్నతస్థాయికి ఎదిగారు. ఓవైపు కుటుంబాన్ని నడిపిస్తూ ఉంటూనే వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడడం ఎంతో సంతోషకరమైన విషయం. మా కుటుంబ నేపథ్యమంతా చైతన్యంతో కూడుకున్నదే. పోరాటాలు నిత్యకృత్యమే. అదే పోరుబాటలో ఉండి మహిళా సమస్యలపై పోరాడుతున్నా.

–నాయిని లలిత, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు

రాణిస్తేనే మహిళలకు గుర్తింపు..



నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిం చాలని అప్పుడే మహిళలకు తగినంత గుర్తింపు లభిస్తుంది. ఒకప్పుడు ఇంటి వరకు పరిమితమైన నాకు నా భర్త శశిధర్ రెడ్డి సహకారంతో కుటుంబ బాధ్యత కొనసాగిస్తూనే అమీన్పూర్ కౌన్సిలర్‌గా ఐదేండ్లు పని చేయడం ఎంతో సంతోషంగా ఉంది. స్ఫూర్తి పట్టుదలతో ప్రయత్నిస్తే మహిళలు ఎంతో ఉన్నత స్థాయికి చేరుకొని సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది.

– జి.లావణ్య, తాజా మాజీ కౌన్సిలర్ అమీన్పూర్

మహిళా సమానత్వం ఇంటి నుంచే ప్రారంభమవ్వాలి

- కలెక్టర్ క్రాంతి వల్లూరు
- మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ప్రత్యేక కార్యక్రమం

నవతెలంగాణ-సంగారెడ్డి



మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని, ఇంట్లో మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మహిళల సమానత్వం ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ఇంట్లో ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా చూడాలని సమానంగా చదివించాలని సూచించారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాల్లో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు. చదువే మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం.. అమ్మాయిల చదువు ఆ కుటుంబానికి వెలుగును ఇస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ మంచి విద్యను అందించాలని సూచిం చారు. కేజీబీవీ, గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో చదువుతున్న బాలికల భవిష్యత్తు కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మగ పిల్లలను, ఆడ పిల్లలను సమానంగా పెంచాలన్నారు. బాల్యం నుంచే ఇంట్లో సమానత్వం పెంపొం దించాలన్నారు. మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పద్మజారాణి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, పిడి డీఆర్డి ఏ జ్యోతి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి వసంత కుమారి, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యతనిస్తున్న ఆనంద్ మహేంద్ర

నవతెలంగాణ-జహీరాబాద్



మహిళలకు అన్ని రంగాల్లో మహేంద్ర అండ్ మహేంద్ర చైర్మెన్ ఆనంద్ మహేంద్ర ప్రాధాన్యత కల్పిస్తూ అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని జహీరాబాద్ ట్రాక్టర్ ప్లాంట్ హెడ్ వెట్స సీతారామయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పరిశ్రమలో మహిళా కార్మికులతో శుక్రవారం ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహేంద్ర అండ్ మహేంద్ర గ్రూప్‌లో ఉన్న వివిధ పరిశ్రమల్లో మహిళలకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చి వారికి అన్ని రంగాల్లో గుర్తింపు ఇస్తున్నారన్నారు. దేశ విదేశాల్లో ఉన్న మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీల్లో ఎంతోమంది మహిళా ఉద్యోగులకు వారి సామర్థ్యాన్ని గుర్తించి ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. జహీరాబాద్ పట్టణంలోని మహేంద్ర ట్రాక్టర్ ప్లాట్‌లో వివిధ రంగాల్లో సుమారు 200కు పైగా మహిళా కార్మికులు విజయవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. తమ తమ విభాగాల్లో వారు చేపడుతున్న కృషితో ఎంతో శక్తివంతమైన ట్రాక్టర్లను తయారు చేసి వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నట్టు కొని యాడారు. అనంతరం ప్లాంట్‌లో మహిళా కార్మికులు నిర్వ హిస్తున్న వివిధ విభాగాల్లోకి వెళ్లి ఆయా మహిళా కార్మికుల పని విధానాన్ని గుర్తించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలోపరిశ్రమ కార్మికులు,సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

రూ.5లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-న్యాల్‌కల్



2022-2023 ఎంజీఎస్ఆర్ఈజీఎస్‌కి సంబంధించిన రూ.5లక్షల నిధుల నుంచి మల్గి మల్లన్న ఆలయానికి సీసీ రోడ్డు నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభించారు. డాక్టర్ రాజశేఖర్, శివచారి స్వామీజీతో పాటు తాజా మాజీ సర్పంచ్ మల్లన్న, ఆలయ కమిటీ అధ్యక్షులు మారుతి ఆధ్వర్యంలో పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మారుతి మాట్లాడుతూ.. మల్గిలో సీసీరోడ్డుతో మల్లన్న ఆలయ అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామస్తులు సిద్ధారెడ్డి కుశాల్ పాటిల్, అర్జున్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్ఞానమంజరి

నవతెలంగాణ-సంగారెడ్డి



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వైజ్ఞాన మంజరి మహిళా సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..దోపిడీతో కూడిన పెట్టుబడిదారీ వ్యవస్థను సవాల్ చేస్తూ మహిళలు ముఖ్యంగా శ్రామిక మహిళలు జరిపిన పోరాటాలకు చిహ్నంగా మహిళా దినోత్సవం జరుపుతు న్నామన్నారు. ఇప్పుడు మహిళా దినోత్సవం అంటే మహిళల కోసం వంట లు పోటీలు నిర్వహించడం లేదా నగలు చీరలు ఇతర వస్తువుల పై డిస్కౌంట్లు అమ్మకాలు పెట్టడం అయిం దని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దినోత్సవాన్ని పెట్టుబడిదారీ సామాజిక శక్తులు దొరకబుచ్చుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రత్యక్షంగానూ, పరోక్షంగాను మహిళలు లేని పోరాటాలు ఊహించడం కష్టమన్నారు. అయినా మహిళలను నాజూకుతనానికి ప్రతీకలగానో దైవత్వానికి చిహ్నాలు గాను చిత్రించి చరిత్ర వారి పాత్రను పక్కన పెట్టేయడం జరిగిందన్నారు. అసమానతులకు మూలాలు వెతికి అందుకు పరిష్కార మార్గాలు చూడాలన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు పెట్టుబడిదారులకు ఉత్పత్తిలో అవసరమయ్యారు కానీ తమ హక్కుల దగ్గర మాత్రం గుర్తుకు రావట్లేదన్నారు. హక్కులు ఒకరిస్తేనో అడుక్కుంటేనో రావని.. పోరాడి సాధించుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలన్నారు. చదువే మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం అని.. అమ్మాయిల చదువు ఆ కుటుంబానికి వెలుగును ఇస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ మంచి విద్యను అందించాలన్నారు. 2025 సంవత్సరానికి, చర్యను వేగవంతం చేయండి ' అనేది ఇతివృత్తం, ఇది లింగ సమానత్వం వైపు వేగవంతమైన చర్యలు ఉండాలని తెలియజేస్తుందన్నారు. మహిళలకు సమాన అవకాశాల వాతావరణాన్ని సృష్టించడానికి వివిధ వ్యక్తులు సంస్థల నుండి సమిష్టి ప్రయత్నాలకు కూడా ఉండాలని పిలుపునిస్తుందన్నారు. మహిళలుగా ఉద్యమాల్లో ముందు ఉండి సమాజ మార్పు కోసం కృషి చేయాలన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-న్యాల్‌కల్

హద్నూర్, న్యాల్‌కల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలను ఉప తహసిల్దార్ రాజిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తప్పకుండా తాగు నీరు, వైద్యం అందుబాటులో ఉంచాలన్నారు. న్యాల్ కల్ పరీక్ష కేంద్రంలో 373 విద్యార్థులకు గాను 363 మంది హాజరు కాగా 10 మంది గైరాజరయ్యారు. హద్నూర్‌లో 128 గాను 122 హాజరు కాగా 6 మంది విద్యార్థులు గైరాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్ అర్జున్ తెలిపారు.

మహిళా చట్టాలను ఉపయోగించుకుని ముందుకు సాగాలి

బి.లక్ష్మి న్యాయవాది

నవతెలంగాణ-సంగారెడ్డి



మహిళా చట్టాలను ఉపయోగించుకుని ముందుకు సాగాలని న్యాయవాది బి.లక్ష్మి మహిళలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా మహిళా సోదరి మణులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంతర్జాతీయ దినోత్సవం అంటే నేడు జరుపు కుంటున్నట్లుగా మాత్రం కాదని.. అంతర్జాతీయ మహిళా దినో త్సవం అంటే 117 సంవత్సరాల కిందట, న్యూయార్క్ మహా నగరంలో వేలాది మంది మహిళలు పని గంటలు తగ్గించా లని తమ హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం చర్చించి భవిష్యత్తు పోరా టాల కోసం వేసుకున్న ప్రణాళికలను మననం చేసుకోవ డానికి ఉద్దేశించబడిందన్నారు. సమాజాన్ని మార్చేందుకు పిల్లలు వారి ప్రతినిధులు సృష్టించుకున్నది అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొదటి సోష లిస్ట్ విప్లవంలో భాగమైన విప్లవ క్రమాన్ని ప్రారంభించిన శ్రామిక మహిళలను సత్కరించుకునే రోజు అని గుర్తు చేశారు. ఒక నానా నికి బొమ్మ బొరుసు ఉన్నట్టుగానే మనదేశంలో కూడా మహి ళలకు ఉన్న అనేక అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదుగుతున్న మహిళల సంఖ్య నేడు గణనీయంగా పెరిగిందన్నారు. మరోవైపు ఎన్ని చట్టాలు ఉన్నా నేటికీ మహిళల పైన బాలికల పైన హింస, లైంగికదాడులు , అవమానాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. నేటి ఆధునిక భారతదేశంలో కుటుంబ సభ్యులు బంధువుల దగ్గరే ఆడపిల్లకు రక్షణ లేకుండా పోతుందన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఒక మహిళను కడుపులో ఉన్నప్పటి నుండి చివరి శ్వాస వరకు మహిళలను రక్షిస్తుందన్నా రు. కడుపులో ఉన్నప్పుడు ఆడపిల్ల అని తెలియగానే తుంచేయ కుండా కాపాడడానికి గర్భనిరోధక నివారణ చట్టం 1971 కాపా డుతుందన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు ఆడపిల్లనైనా మగ పిల్లవాడినైనా సమానంగా పెంచాలని చెబుతుందన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006, వరకట్న నిషేధ చట్టం 1961, వ్యభిచార నిరోధక చట్టం 1956, మహిళల అసభ్య ప్రదర్శన నిరోధక చట్టం 1986, సతీ నిరోధక చట్టం 1987, హిందూ వివాహ చట్టం 1955, హిందూ వారసత్వ చట్టం 1956, కనీస వేతన చట్టం 1948, మెటర్నటీ బెనిఫిట్స్ చట్టం 1961, పోక్సో ఆక్ట్ 2012, డొమెస్టిక్ వైలెన్స్ ప్రొబిషన్ ఆక్ట్ 2005, అక్రమ రవాణా నిరోధక చట్టం 2006- వ్యభిచా రులుగా, జోగినీలుగా, కిడ్నీలో అమ్ముకోవడం, తక్కువ వేతనానికి కార్మికులుగా చేర్చడం. మెయింటెనెన్స్ చట్టం,99 ఆఫ్ 1998, సీనియర్ సిటిజన్ చట్టం 2007 , ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తే ప్రతి ఆడ కూతుర్ని కంటికి రెప్పలా కాపాడుకోవడానికి అవకాశం ఉందన్నారు. ప్రతి మహిళ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సమానత్వం సాధించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. తమ కోసం మాత్రమే కాకుండా ఇతరుల కోసం పాటుపడాలని, సాటి మహిళకు చైతన్యం అందిస్తూ ముమ్ముందుకు సాగాలని కోరుకుంటునట్టు చెప్పారు.

నవతెలంగాణ
3
మెదక్
శనివారం | 08 మార్చి 2025 | www.navatelangana.com

పాఠశాలలను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్



నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని తిప్పనగుళ్ళ ఎంపియుపిఎస్, చల్మెడలోని జెడ్ పి హెచ్ ఎస్‌లతో పాటు గ్రామాలలోని పాఠశాలలను మండల ప్రత్యేక అధికారి ఎంపీడీవో రాజిరెడ్డి శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ చల్మెడ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వ మెనూ ప్రకారం మధ్యహ్నభోజనాన్ని విద్యార్థులకు సరిగ్గా వంటలను రుచికరంగా అందిస్తున్నారా? లేదా? అని పరిశీలించామన్నారు. పాఠశాల ఆవరణలో పరిసరాల పరిశుభ్రత ను పరిశీలించారు. పదవతరగతి విద్యార్థులకు పరీక్షలకు గురించి పలు సూచనలు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాదగిరి, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, రామ్మోహన్, శ్రీనివాస్, నివేదిత, రజిత, యాదగిరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇన్స్పైర్‌కు రాంపూర్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని రాంపూర్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి దనేష్ ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి తెలిపారు. ఇన్స్పైర్ అవార్డు ఎంపిక కావడానికి కృషి చేసిన గైడ్ టీచర్ అన్నారం అర్జున్‌ను విద్యార్థి దనేష్‌ను ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి, ఉపాధ్యాయ బృందం ఈశ్వరయ్య, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్ ఏఏపీసీ చైర్మన్ ఇందిరలు అభినందించారు.



మహిళా ఉద్యోగులకు సన్మానం



నవతెలంగాణ-తొగుట

ఎక్కడ స్త్రీలు గౌరవించబడ తారో అక్కడ గౌరవం దక్కుతుందని తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. శుక్ర వారం జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాల యంలో మహిళా ఉద్యోగులను ముం దస్తుగా సన్మానం చేశారు. డిప్యూటీ తహసీల్దార్ బీ. శ్రావణి, జూనియర్ అసిస్టెంట్ ఎస్. మణెమ్మ ఆఫీస్ సబ్ ఆర్డినేట్ ఏం. దుర్గమ్మలను తహసీల్దార్ సిబ్బందితో కలిసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఎస్. అశోక్ రాజు, సీని యర్ అసిస్టెంట్ కే. రాజమల్లు, కార్యాలయ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా ముందస్తుగ తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ సూచించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వడదెబ్బ లక్షణాలను వివరిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. కావలసిన మందులన్నీ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వడదెబ్బకు సంబంధించిన మరింత సమాచారం కొరకు, దగ్గరలోని ఆశ లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నారాయణరావు, డాక్టర్ రేవతి, డాక్టర్ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు.పాల్గొన్నారు.

ఘనంగా టీచర్స్ డే



నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండలం నార్సింగి శ్రీ సాయి స్కూల్లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన కావించారు. ఈ సందర్భంగా డి ఈ ఓ గా సంకీర్తన. ఎంఈఓ గా నితీష్. కరెస్పాండెంట్. శృతి, ప్రిన్సిపల్అవంతిక, వైస్ ప్రిన్సిపల్ మైథిలి, పి టి సంజయ్, హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు. నిఖిల్. హరీశ్వర్. పిజ్జా. తైసిన్ సుల్తానా. వన్ మై, అక్షిత. ధనుశ్రీ.. మణికంఠ. అరవింద్. కార్తీక్. అరవింద్. గణేష్. అభిలాష్..హరీశ్వర్. నిఖిల్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. బోధనలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు పాఠశాల మేనేజ్మెంట్ భాస్కర్, నరేష్, శివ, మహేష్ ను బహుమతులు అందజేశారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-శివ్వంపేట

జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పాంబండ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పాంబండ గ్రామానికి చెందిన చెందిన గుమ్ముల శేఖర్ (35) భార్య గత 10 సంవత్సరాల క్రితం మరణించగా అప్పటి నుండి తన నానమ్మతో కలిసి గుడిసెలో నివాసముంటున్నాడు. ఈనెల 6న తనకు ఆరోగ్యం బాగాలేనందున మృతుని నానమ్మ పోచమ్మ ఆసుపత్రికి వెళ్లగా శేఖర్ ఇంట్లోనే ఉన్నాడన్నారు. ఆసుపత్రి నుండి నానమ్మ వచ్చి చూసే సరికి చీరతో శేఖర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తండ్రి గుమ్ముల శివ్వయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. తన చిన్న కొడుకు వచ్చిన తర్వాత పిర్యాదు చేయాలనే ఆలోచనతో పిర్యాదు చేయడం కొంత ఆలస్యం అయిందని మృతుని కుటుంబసభ్యులు తెలిపారని ఆయన అన్నారు.

గూడూరు శ్రీగురుపీఠంలో ప్రత్యేక పూజలు

- శివకుమార్ గౌడ్ దంపతులు

నవతెలంగాణ-శివ్వంపేట

మెదక్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా రూపుదిద్దుకుంటున్న మండలంలోని గూడూరు శ్రీగురుపీఠంలో హైకోర్టు న్యాయవాది, శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల పాల్గొన్నారు. శుక్రవారం దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు, వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి శ్రీసూక్త, మన్యసూక్త అభిషేకపూర్వక షోడపచార మహా పూజలు నిర్వహించారు. అగ్ని ప్రతిష్ట, శ్రీగణపతి ఆదర్వ హెూమము, మన్యసూక్త పురుష శ్రీసూక్త హావనము, శ్రీదత్తాత్రేయ మూలమంత్ర, త్రిషతి హెూమం, శ్రీసాయినాథ మూలమంత్ర హావనముతో పాటు మంత్రపుష్పం, మంగళనీరాజనం కార్యక్రమలను అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్త, స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, గడ్డమీది కృష్ణగౌడ్, కొడకంచి రవీందర్ గౌడ్, పత్రాల శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయితీ కార్మికుల ధర్నా



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ నాయకుడు తునికి శ్రీకాంత్, పంచాయతీ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నారాయణరావుపేట ఎంపీడీవో కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ, శ్రీరాములు, ఎంపీఓ, శ్రీనివాసరావులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకులు తునికి శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వేతనాలు ప్రతి నెల ఒకటో తేదిన అకౌంట్లో జమ చేసే విధంగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఈఎస్ఐపీఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు .లేని ఎడల రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్మికులు దుర్గయ్య,రాజయ్య, భూపతి, తదితరులు పాల్గొన్నారు.

పిల్లుట్లలో బాధితులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన పెద్దపులి కృష్ణ, జగతమ్మ దంపతులు రోడ్డు ప్రమాదంలో గాయపడి సంగారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం పార్టీ గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. అదేవిధంగా మండలంలోని లింగోజీగూడ గ్రామంలో పూరి గుడిసె కాలిపోయి నిరాశ్రయులుగా మిగిలిన మాల ప్రభాకర్, సోని దంపతులకు ఉచింతంగా గ్యాస్ సిలెండర్, నిత్యావసర సరుకుల కొనుగోలు కోసం రూ. 5 వేల ఆర్థికసాయం అందించి, పుట్టెడు బాధలో ఉన్న బాధిత కుటుంబానికి బాసటగా నిలిచారు. చిన్నగొట్టిముక్కుల ఇటీవలే యాక్సిడెంట్ లో గాయపడిన శ్రవణ్ ఆసుపత్రి ఖర్చులకు ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి,బెస్త కిష్టయ్య,బెస్త ముత్యాలు, గుల్లయ్యగారి కిష్టయ్య,యువ నాయకులు బుర్ర మురళీ గౌడ్,పెద్దపులి సతీష్, దినేష్ రెడ్డి, బాసంపల్లి నర్సిములు, గుర్రాల బాలేష్, వారాల గణేష్, ఇసారపు రాజు గౌడ్, వజ్జ శ్రీనివాస్, ఇసుగారి అరుణ్, నాగ్యారి యాదగిరి, దొంతి లక్ష్మణ్, మైనార్టీ నాయకులు షేక్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- మండల ప్రత్యేక అధికారి నీలిమ



నవతెలంగాణ-వెల్దుర్తి

కస్తూర్బా పాఠశాలలో విద్యనభ్యసించి విద్యార్థినిలకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారిని నీలిమ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించారు. కూరగాయలను శుభ్రంగా కడిగి వంట చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. పరిసరాల ప్రాంతాలను నిత్యం శుభ్రం చేయాలన్నారు. వంట వస్డే సమయములో శుభ్రత పాటించాలని సూచించారు. నైట్ వాచ్‌మెన్ లేక ఇబ్బందులు పడుతున్నామని పాఠశాల స్పెషల్ అధికారి ఫాతిమా ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు. వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ హాస్టల్ సందర్శించారు. అక్కడ ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. మరుగుదొడ్లను పరిశీలించారు. శుభ్రంగా ఉండి బాగా చదువుకోవాలని సూచించారు. తహసిల్దార్ కృష్ణ డిప్యూటీ తహసిల్దార్ గ్రామపంచాయతీ సెక్రటరీ బలరాం రెడ్డి తదితరులు ఉన్నారు.

మండలంలో పబ్బ మహేష్ గుప్త ఆర్థిక సహాయం



నవతెలంగాణ-శివ్వంపేట

నిత్యం ఎంతో మంది బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచే మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త శుక్రవారం పలువురు కుటుంబాలకు సహకారం అందించి అండగా నిలిచారు. మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన చింతకుంట పోచయ్య దంపతుల కూతురు వివాహానికి, బొజ్యా తాండకు చెందిన మాలోత్ రాంసింగ్ దంపతుల కూతురు వివాహానికి, అల్లీపూర్ గ్రామానికి చెందిన డాకూరి రాములు కుటుంబానికి రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహకారాన్ని, అల్లీపూర్ గ్రామానికి చెందిన పాంబండ సాయిలు దంపతుల కూతురు హరిత వివాహానికి పుస్తె మట్టెలను అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వేమారెడ్డి, కుమ్మరి శంకర్, చిక్కుడు బాలేష్, అశోక్ గుప్త, కట్ట భూదయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, లక్ష్మీనర్సయ్య,పైనం యాదగిరి, పిల్లి మధు,కొండల్, పోచగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

- ఎంపీడీవో కార్యాలయం ముందు కార్మికుల ధర్నా
- గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్



నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికులు గత మూడు నెలల నుంచి జీతాలు రావడం లేదని ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేశారు. అనంతరం ఇంచార్జ్ జూనియర్ అసిస్టెంట్ మల్లేశం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ మూడు నెలలుగా జీతాలు పెండింగ్ ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని ఎస్‌టిఓలో వేసిన చెక్కులు వెంటనే విడుదలయ్యేలా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా వేతనాలు రాక కార్మికులు అప్పులు తెచ్చుకొని కుటుంబాన్ని పోషించుకుంటూ గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయాల్సిన పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ కార్మికులను ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరూ ఐక్యం చేసి మరో పోరాటానికి సన్నద్ధం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్ ఉపాధ్యక్షులు స్వామి వీరేష్ పుష్ప ఇందిరా బాలమణి అంజయ్య అర్జున్ రాములు ముత్యాలమ్మ శోభ లక్ష్మి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ లేని రుణాలతో మహిళల ఆర్థికాభివృద్ధి

- రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మహిళా గ్రూప్



నవతెలంగాణ-నిజాంపేట

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో అధికారికంగా నిర్వహించడం పట్ల మండల కేంద్రానికి చెందిన సాత్విక మహిళా గ్రూపు సభ్యులు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సాత్విక గ్రూపు సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. బ్యాంకులు ఇచ్చే రుణాలతో కిరాణా షాపులు, కూరగాయ తోటలు వ్యవసాయానికి ఉపయోగించుకుంటూ అభివృద్ధి చెందుతున్నామన్నారు. ఒకప్పుడు సమాజంలో బ్యాంకులు రుణాలను వడ్డీలకు ఇచ్చేవని ప్రస్తుతం వడ్డీ లేకుండానే రుణాలు ఇస్తున్నారన్నారు. స్వసక్తితో మహిళలు దినదినాభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు. చదువులకు కూడా విద్యార్థులకు ప్రభు త్వాలు రుణాలు అందిస్తున్నారని పై చదువులు చదువు కోవడానికి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సీఏ సౌందర్య మాట్లాడుతూ సాత్విక గ్రూపు సభ్యులు 12 లక్షల వరకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు నుంచి రుణాలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతినెల సమయానికి బ్యాంకులకు డబ్బులు చెల్లించుకుంటూ అధిక రుణాలు పొందుతున్నారన్నారు. సమాజంలో మహిళ లకు అధిక ప్రాధాన్యత ప్రభుత్వాలు కల్పిస్తు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బండారి చంద్రకళ, కవిత, చిన్నక్క, శ్రావణి, రోజా, తార, కళ్యాణి, శశిరేఖ, స్వప్న, సరోజ, పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌కు ప్రత్యేక ధన్యవాదాలు

బండారి చంద్రకళ, సాత్విక గ్రూప్ సభ్యురాలు, నిజాంపేట



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి గ్రౌండ్‌లో మహిళా దినోత్సవాన్ని అధికారికంగా జరపడం చాలా సంతోషకరమైన విషయం. కోటి మంది మహిళలను అభివృద్ధి చేయడమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్న సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు. వడ్డీ లేని రుణాలను అందిస్తున్న ప్రభుత్వానికి సాత్విక గ్రూపు సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు.

నేటీ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట

కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగే మెగా జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు ఉపయోగించుకొని తమ కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా, సెషన్స్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్ సాయి రమాదేవి సూచించారు. శుక్రవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకొని జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో క్రిమినల్, సివిల్, ఎక్సైజ్ కేసులు, ఎస్ఐ ఆక్ట్, మోటార్ వాహనాల కేసులు అధిక మొత్తంలో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్, కౌంపొడబుల్, సివిల్, చెక్ బౌన్స్, మోటారు వాహనాల కేసులలో రాజి కుదిర్చి, జతీయ లోక్ అదాలత్ లో అధిక మొత్తంలో కేసులు రాజిపడేటట్లు చూడాలని న్యాయవాదులకు సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా న్యాయవాదులకి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జీలు స్వాతి రెడ్డి, శ్రావని యాదవ్, తరణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, సెక్రటరీ సత్యనారాయణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేసవిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

- విద్యుత్తు శాఖ రూరల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మెదక్ జిల్లా వ్యాప్తంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా వేసవికాలంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని విద్యుత శాఖ రూరల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని కూచన్ పల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ లో కోటి రూపాయలతో కొత్త పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఛార్జింగ్ చేసి ఆయన ప్రారంభించారు.

మండల పరిధిలోని నాగపూర్ సబ్ స్టేషన్ లో కొత్త 11 కెవి సుల్తాన్ పూర్ ఫీడర్ ను 20 లక్షల రూపాయలతో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ సూపర్ డెంట్ ఇంజనీర్ ఎస్ ఇ శంకర్, ఏ డి ఏ మోహన్ బాబు, ఏ ఈ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు స్వేచ్ఛనిస్తే పనిలో సత్తా చాటుతారు

- ఆమెకు సరిలేరు, సాటిరారు
- అండగా నిలిస్తే ఆమె విజేత
- అన్ని రంగాలలో తనదైన శైలీ చూపిస్తూ ముందుకు

నవతెలంగాణ-కోహెడ

ఆమెకు స్వేచ్ఛనిస్తే పనిలో సత్తాఛాటుతారనేది ముమ్మాటికి నిజమని చెప్పాల్సిందే. మన దేశ రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము సేవలందించగా గతంలో ప్రతిభాపాటేల్ సేవలందించారు. అలాగే తొలి మహిళా ప్రధానిగా స్వర్గీయ ఇందిరాగాంధీ పాలనలో తనదైన ముద్ర వేసుకున్నారు. షీలా దీక్షిత్ ముఖ్యమంత్రిగా మూడు పర్యాయాలు తమ బాధ్యతలను నిర్వర్తించారు. దేశంలో మమతా బెనర్జీ, మాయావతి, జయలలితలు కూడ ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఇలా ఎందరో మహిళల పాలనలో వారి ప్రతిభను ఛాటారు. కాలం మారుతోంది.. మహిళాలోకం పురుషులతో సమానంగా పురోగమిస్తున్నప్పటికి సమస్యలు తమ వెన్నంటే ఉండే సంఘటనలు కోకొల్లలు. అమ్మ.. చెల్లి.. ప్రేయసి.. భార్యగా ఆడది కావాలి... గాని కుమార్తె మాత్రం వద్దే వద్దు. ఆడపిల్ల అని తెలియగానే గర్భంలోనే చాలామంది చిదిమేస్తున్నారు. భ్రూణహత్యలపై కఠినమైన చట్టాలు తెచ్చినా మార్పురావడంలేదు. ఆడపిల్లలు అన్ని రంగాల్లోనూ రాణిస్తూ సత్తా చాటుతున్న ఈ రోజుల్లో కూడా మార్పు రాకపోవడం దురదృష్టకరం. శాస్త్ర సాంకేతిక సమాచార రంగాలలో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇద్దరు సమానమే అంటున్నప్పటికి కొన్ని చోట్ల ఆడవారిపై చిన్నచూపే ఉందని కొందరి అభిప్రాయం. విద్యాభ్యాసం నుంచి పెళ్ళి తర్వాత వరకు కూడ వివక్షతను ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయంగా ఎందరో మహిళలు ఉన్నత స్థానానికి చేరిన, చాలావరకు సమాజంలో ఎంతో స్ఫూర్తి నింపుతున్నా ఇంకా మార్పు రావాల్సిన అవసరం ఉంది.

అత్తారింట్లో వేధింపులు..

కొత్త జీవితంపై ఎన్నో ఆశలతో అత్తారింటి మెట్టు తొక్కితే అక్కడా వేధింపులే. తాను ఒకనాటి కోడలిననేది మరచిన అత్త, ఆడపడచుల సూటిపోటు మాటలు, అబ్బాయికి అదనపు కట్నం ఇలా ఎన్నో సమస్యలతో మహిళలు బలవుతున్నారు. ఇవన్నీ తల్లిదండ్రులకు చెప్పుకోలేక నాలుగు గోడల మధ్య బలవుతున్నారు.

ప్రేమ వేరు.. ఆకర్షణ వేరు

వయసొచ్చిన ఆడపిల్లలపై ప్రేమోన్మాదుల పోరు ఎక్కువైంది. ప్రేమంటారు పెళ్ళంటారు. నిండు జీవితాన్ని నరకంలోకి నెట్టుతారు. అమ్మాయిలు ఇక్కడే కాస్త జాగ్రత్తపడాలి. ఆకర్షణకు లోనై దగ్గరయ్యే వయసు. యవ్వనంలో ప్రేమ వేరు ఆకర్షణ వేరు. ఇందులోని తేడాలు గుర్తించాలి.

ఉద్యోగరీత్యా కష్టాలు

ఆకాశంలోను అవనిలోనూ సగమైన మహిళలకు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలలో వేధింపులు బాధిస్తున్నాయి. సహ ఉద్యోగిగా అండగా ఉండాల్సిన సిబ్బంది కొందరు లైగింక వేధింపులకు పాల్పడుతుండడంతో భద్రత లేకుండా పోయింది.

మహిళలు అన్ని రంగాలలో ఆదర్శంగా నిలవాలి

- తహశీల్దార్ సురేఖ



మహిళలు అన్ని రంగాలలో ఆదర్శంగా నిలవాలని తహశీల్దార్ సురేఖ అన్నారు. అలాగే మొదట టైపిస్ట్ ఉద్యోగం నుంచి ఆర్ఐగా, డిప్యూటీ తహశీల్దార్‌గా సేవలందించి ప్రస్తుతం కోహెడ మండల తహశీల్దార్‌గా సేవలందిస్తున్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైతే ఇంటితో పాటు సమాజం బాగుంటుందన్నారు. నేటి సమాజంలో అన్ని రంగాలలో మహిళలు ఉన్నప్పటికి వివక్ష గురవడం తప్పడం లేదన్నారు. పురుషులతో పాటు స్త్రీలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు.

మహిళలు ఆరోగ్యం ప్రత్యేక దృష్టి సారించాలి

డాక్టర్ నిమ్రా తరుణమ్



మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి ఆరోగ్యంగా ఉంటేనే ఏపనైనా సునాయసంగా చేయగలమని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ నిమ్రా తరుణమ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు శాహిన్ సుల్తానా - తహరోద్దీన్ సహకారం తనకు ఎంతగానో ఉందన్నారు. అలాగే ఈ వృత్తిని ఎంచుకునేందుకు మా తాత అనార్యోగం కూడ కారణమైందన్నారు. తన చిన్ననాటి నుంచి తాత అనారోగ్యంతో ఉన్నప్పుడు ఆయన పడుతున్న కష్టాన్ని దగ్గరనుంచి చూశానన్నారు. ఎంబీబీఎస్ పూర్తి చేసిన కొద్ది నెలలలోనె కోహెడలో ఉద్యోగం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే మహిళలకు భర్త సహకారంతో పాటు ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్నట్లయితే అన్ని రంగాలలో మరింత దూసుకుపోతారన్నారు. ఈ వృత్తి తనకు ఎంతో గర్వంగా ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

అంగన్‌వాడీ టీచర్ నుంచి సూపర్‌వైజర్‌రైన కవిత

సూపర్‌వైజర్ సంటి కవిత



అంగన్‌వాడీ టీచర్ నుండి సూపర్‌వైజర్ ఉద్యోగం సాధించి మహిళలకు ఆదర్శగా నిలిచింది సంటి కవిత. అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో పోటీ పరీక్షలలో ఉత్తీర్ణురాలై సూపర్‌వైజర్‌గా ఎంపికైంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలో చదువు పూర్తయిన తర్వాత ప్రయివేట్ పాఠశాలలకు పంపించవద్దని తల్లిదండ్రులకు ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలోనె నాణ్యమైన విద్య చేకూరుతుందని తెలిపారు. స్త్రీలకు విద్య ప్రాముఖ్యతను గురించి వివరించాలని డ్రాపవుట్ కాకుండా చదివించాలన్నారు.

అండగా నిలిస్తే ఆమె విజేత

- పీహెచ్‌సీ సూపర్‌వైజర్ సుభద్ర



పురుషులతో పాటు కుటుంబ సభ్యులు అండగా నిలిస్తే ఆమె విజేతగా నిలుస్తుందని పీహెచ్‌సీ సూపర్‌వైజర్ సుభద్ర అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో ఉద్యోగంతో పాటు ఇంటి పనులలో సైతం మహిళలు వెనుదిరగడం లేదన్నారు. ఆడపిల్ల అని తెలియగానే గర్భంలోనే చాలామంది చిదిమేస్తున్నారు. భ్రూణహత్యలపై కఠినమైన చట్టాలు తెచ్చినా మార్పురావడంలేదు.

భూసేకరణ వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పరిధిలో భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో ఆర్డీవో రామ్మూర్తి, తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. హుస్నాబాద్, కోహెడ మండలాల్లో రంగనాయక సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ల యొక్క కాలువల భూసేకరణ, నేషనల్ హైవే పనులు ఆగిన చోట భూసేకరణ పూర్తి చేయాలన్నారు. హుస్నాబాద్‌లో నిర్మించబోతున్న పలు ప్రభుత్వ భవనాల భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ రవీందర్ రెడ్డి ,అధికారులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపవద్దు

- 11మందికి రూ.7వేలు జరిమాన
- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి అన్నారు. శుక్రవారం మద్యం తాగి వాహనాలు నడిపిన 11మందికి జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మురళి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమయ్యాయన్నారు. వాహనదారులు మద్యం తాగి డ్రైవ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదంలో ఎంతో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం తాగి వాహనాలు నడిపిన 11 మందికి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి ప్రియాంక ఎదుట హాజరు పర్చగా, రూ.7 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారని తెలిపారు.

ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు



నవతెలంగాణ-దుబ్బాక

పాఠాలు బోధిస్తూ టీచర్లుగా అలరించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ఎంఈఓ జోగు ప్రభుదాస్ అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని.. ఆ దిశగా ఉపాధ్యాయులు చక్కటి విద్యా బోధనను, మెలకువలను అందించాలన్నారు. శుక్రవారం దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వపరిపాలన దినోత్సవానికి ఎంఈఓ ప్రభుదాస్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. కాంప్లెక్స్ హెచ్ఎం బండి నరసవ్వ,పాఠశాల హెచ్ఎం నిమ్మ రమేష్,ఉపాధ్యాయులు సీహెచ్.మధుసూదన్ రెడ్డి,ఆర్.కరుణాకర్,కే.రుచిత పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు నాగపురి విద్యార్థి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం నాగపురి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న తుమ్మ బాలు ఈ నెల 2న హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె అయిలయ్య తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి బాలును ఉపాధ్యాయ బృందం అభినందించారు. అనంతరం అయిలయ్య మాట్లాడుతూ ఈ నెల 29 నుంచి బీహార్ రాష్ట్రంలో జరిగే 39వ జూనియర్ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో విద్యార్థి పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థిని అభినందించిన వారిలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, పద్మ నిరుపమ, విజయ్ కుమార్, మనోజ్ కుమార్, ప్రకాష్ రెడ్డి, మాధవి, యాదగిరి, స్వర్ణ కుమార్, కనక లింగం, రాజేశ్వరి, ఫహీం సుల్తానా, ఉమర్, స్వామి ఉన్నారు.

మహిళలు ఆర్థిక, అక్షరాస్యతను సాధించాలి

- సబ్ రిజిస్ట్రార్ పీ.సుగుణ



నవతెలంగాణ-దుబ్బాక

మహిళలు ఆర్థిక, అక్షరాస్యతను సాధిస్తేనే పురుషులతో సమానంగా గౌరవాన్ని పొందవచ్చని దుబ్బాక సబ్ రిజిస్ట్రార్ పీ.సుగుణ అన్నారు. శనివారం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని' పురస్కరించుకొని ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి దశ నుండే బాలికలు తమకు నచ్చిన అంశాలను, రంగాలను ఎంచుకుని పట్టుదలతో చదువుకోవాలన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా వ్యాపార, వాణిజ్య రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు.

మహిళల్ని గౌరవించాలి

- ప్రిన్సిపాల్ ఎస్.బుచ్చిబాబు



నవతెలంగాణ- దుబ్బాక

సహనానికి ప్రతిరూపమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ప్రిన్సిపాల్ ఎస్.బుచ్చిబాబు అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్లో మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు మహిళా ఉపాధ్యాయులు,మధ్యాహ్న భోజన కార్మికులకు క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,పలువురు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-వర్గల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వర్గల్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉపాధ్యాయురాళ్ళు రజని, భాగ్య లక్ష్మి, సరస్వతి, నాగమణిలను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో సత్కరించి ప్రతి ఒక్కరికీ భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు మారుతి, కనకయ్య, మల్లికార్జున్ పాల్గొన్నారు

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఎంజిఎన్ ఆర్ ఇజిఎస్ నిధులు రూ.4 లక్షల వ్యయం తో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గర్నపల్లి చంద్రం నాయకులు కుమార్, రాజబాబు,నవీన్,శ్రీనివాస్, వినోద్,నర్సింహారెడ్డి, దయానందం, కొక్కొండ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-సిద్ధిపేట : పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో శనివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పండరి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రంగదంపల్లి సబ్ స్టేషన్ నుండి 11 కె.వి ఎల్ఐసి ఫీడర్ కింద చెట్ల కొమ్మల కత్తి రింపు, నిర్వహణ పనులు, ఇతర పనులు వలన విద్యుత్ సరఫరాలో అంతరా యం ఉంటుందని తెలిపారు. పట్టణంలోని కుశాల్ నగర్, బృందావన్ కాలనీ, మణికంఠ కాలనీ, ఆదర్శ నగర్, కొత్త బస్టాండ్ ఎదురుగా, ఎల్ఐసి కాల నీ, శ్రీనివాస నగర్, సజిత్‌పుర, టెలికామ్ నగర్, మహాశక్తి నగర్, కెసిఆర్ నగర్, విద్యా నగర్ లో అంతరాయం ఉంటుందని, ప్రజలు వ్యాపారస్తులు సహకరిం చాలని కోరారు.

గౌతమ్ మోడల్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన



నవతెలంగాణ-సిద్ధిపేట

పట్టణంలోని గౌతమ్ మోడల్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా తమ తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు చదువుతోపాటు సృజనాత్మకత, నైపుణ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు వారి ఆలోచనలు ఇలాంటి కార్యక్రమాల ద్వారా బహిర్గతం అవుతాయని పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ తెలిపారు. విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి, షాదుల్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం జేపీ తండా ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రం, ఉపాధ్యాయులు శోభారాణి, రమ్య లు పాల్గొనగా పాఠశాల ఉపాధ్యాయులు ను సన్మానించారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు కేటాయించాలి

- నిర్వాసితులకు ప్యాకేజ్ ఇవ్వాలి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని గత కేసీఆర్ ప్రభుత్వంలో లక్కీడ్రాలో వచ్చిన 1156 మంది లబ్దిదారులకు వెంటనే పట్టాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ బాధితులకు పెండింగ్లో ఉన్న ప్యాకేజీలను ప్లాట్ లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్ అండ్ ఆర్ కాలనీలో తక్షణమే స్మశాన వాటికలకు ఖాబ్రస్థాన్‌లకు స్థలాలను కేటాయించి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఒంటరి మహిళలకు ప్యాకేజీలను ప్లాట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ క్యాంప్ ఆఫీస్ నుంచి ర్యాలీగా గజ్వేల్ ఆర్డీవో ఆఫీస్‌కి వెళ్లి మల్లన్న సాగర్ ఆరెండర్ కాలనీ బాధితులతో గజ్వేల్ మున్సిపాలిటీలోని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో కలిసి గజ్వేల్ ఆర్డిఓకు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోని కేసీఆర్ ప్రభుత్వం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సి పాలిటీలోని నిరుపేదల కోసం దాదాపు 1200డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టడం జరిగిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపికను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందన్నారు. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడం వలన వారికి పట్టాలను పంపిణీ చేయలేదని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని లక్కీ డ్రాలో వచ్చిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే పట్టాలని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, మాజీ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, బీ ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, గోపాల్ రెడ్డి, రాజు,బొగ్గుల చందు, మరికంటి కనకయ్య, గంగిశెట్టి రవీందర్, పంబాల శివ, మామిడి శ్రీధర్, అత్తిలి శ్రీనివాస్, అల్వాల బాలేష్, సీనియర్ నాయకులు హైదర్ పటేల్, గులాం, అహ్మద్ సర్పంచుల స్వామి, రాజు, కనకయ్య, నరేష్, కో ఆప్షన్ ఉమర్, స్వామి చారి, సుమో శ్రీను, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ డబుల్ బెడ్ రూమ్ లక్కీ డ్రా లబ్ధిదారులు,మల్లన్న సాగర్ గ్రామాల బాధితులు, తదితరులున్నారు

ఘనంగా పాఠశాల సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహణ

నవతెలంగాణ -నంగునూరు

మండలంలోని నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల సముదాయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొని 90కి పైగా ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. పర్యావరణంనకు , వర్షపు నీటి వినియోగం, సోలార్ విద్యుత్ తయారీ దానిని ఉపయోగం తదితర సృజనాత్మకమైన నూతన ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ఎగ్జిబిట్స్‌ను కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శాస్త్రీయ పరిశీలన దృష్టితో వీక్షించారు. అనంతరం నిర్వహించిన ముగింపు సమావేశంలో నర్మెట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లా డుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం శాస్త్రీయ విజ్ఞానం పెంపొందిం చుకొనుటకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఆహ్వానితులైన నంగునూరు, గట్ల మల్యాల, అం క్షాపూర్ గ్రామాల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు రామస్వామి, రమేశ్ ,నాగార్జున రెడ్డిలు మాట్లాడుతూ జడ్పీహెచ్ఎస్ నర్మెట స్కూ ల్ కాంప్లెక్స్‌లో స్కూల్ కాంప్లెక్స్ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం వలన పిల్లలో నిగూఢమైన శాస్త్రీయమైన ఆలోచనను బయటకు తీయడం వారికి సైన్స్ పట్ల అవగా హన పెంపొందించుకోవడం జరుగుతుందన్నారు. భవిష్య త్తులో శాస్త్రవేత్తలుగా రూపొందడానికి ఇది ఒక చక్కటి కార్య క్రమం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఎ.సత్యనారాయణ, గణపతి,అశోక్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, కనకయ్య, జనార్దన్ రెడ్డి, అశోక్, త్రివిక్రమ్ శర్మ, సత్యనారాయణ, మంగమ్మ, పర్వేజ్, సీఆర్పీ రేణుక, పవన్ లు పాల్గొన్నారు.



కాలం చెల్లిన..వాహన స్క్రాపింగ్ విధానం కఠిన తరం

- రాష్ట్రంలో... రెండో స్క్రాపింగ్ కేంద్రం ప్రారంభం
- భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణం అందిద్దాం
- ట్రాన్స్ పోర్ట్ జిల్లా అధికారి కొండలరావు



నవతెలంగాణ-వర్గల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ చర్యలు తీసుకుంటుండగా, కాలం చెల్లిన వాహన స్క్రాపింగ్ చట్టాన్ని కఠిన తరం చేస్తున్నట్లు రవాణ జిల్లా అధికారి కొండలరావు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం చందాపూర్ శివారులో అంబర్ ఎంటర్ ప్రైజెస్ పేరిట రెండవ స్క్రాపింగ్ కేంద్రం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణం కల్పించే క్రమంలో కాలం చెల్లిన వాహనాల తొలగింపు ప్రక్రియ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. పాత వాహనాలు తొలగింపుతో రహదారుల భద్రత మెరుగుపర్చి కాలుష్యాన్ని నియంత్రించవచ్చన్నారు. అయితే కాలం చెల్లిన వాహనాల తొలగింపులో ప్రభుత్వం వివిధ రకాల రాయితీలు కల్పిస్తుండగా, కొత్త వాహనాలను ప్రోత్సహించినట్లు అవుతుందని తెలిపారు. కాగా ద్విచక్ర, త్రిచక్ర, ఫోర్ వీలర్, భారీ వాణిజ్య వాహనాలను అధికృత ఆటోమేటిక్ టెస్టింగ్ సిస్టం ద్వారా ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించి చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యం గా కాలుష్య నియంత్రణ బోర్డు ఆమోదంతో స్క్రాపింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తుండగా, ఒరిజినల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పునరుద్ధరించని, ఫిట్నెస్ మంజూరి కానీ, వివిధ సందర్భాలలో దెబ్బతిన్న, గడువు ముగిసిన వాహనాలను స్క్రాపిం గ్ కేంద్రాలకు పంపిస్తామని, ఇందుకు వాహనదారులు సహకరించాలని కోరారు. వాతావరణాన్ని సంరక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రిస్టోఫర్, ఏసిపి వెంకట్ రెడ్డి, సంస్థ డైరెక్టర్లు గిరీష్ కుమార్, హరి గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ప్రిన్సిపాల్ జీ.విమల



నవతెలంగాణ-దుబ్బాక:

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని.. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ జీ.విమల అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం నేర్చుకోవాలన్నారు. ఉన్నత స్థాయిల్లో ఉన్న మహిళలు.. పేద, ధనిక తారతమ్యాలు చూడకుండా సాటి మహిళలకు ప్రాధాన్యమివ్వాల న్నారు.పరిమిత స్వేచ్ఛతో.. స్వతంత్రంగా బతకాలని, మహిళలు తమ సహజత్వాన్ని నిలుపుకోవాలని సూచించారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానామస్)లో శుక్రవారం ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సౌజన్యంతో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ నిఖత్ అంజుం మాట్లాడుతూ మహిళలు ఎవరిపై ఆధారపడకుండా సొంత ఆలోచనలతో ముందుకెళ్లాలన్నారు. అమ్మ సమాజానికి తొలి గురువు అని, ఆమె క్రమశిక్షణతో ఉంటూ కుటుంబ సభ్యులను క్రమశిక్షణలో ఉంచినట్లయితే సమాజంలో శాంతి నెలకొం టుందన్నారు. కళాశాల విద్యార్థినిల నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. తదనంతరం కళాశాల సీపీడీసీ మెంబర్ డాక్టర్ మీల శ్రీధర్ మరియు అధ్యాపకులు కళాశాల మహిళా అధ్యా పకులను సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ గణపతి రావు, కళాశాల సిపిడిసి మెంబర్ డాక్టర్ మీల శ్రీధర్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కవిత, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కెప్టెన్ భవాని, ఎన్.సి.సి. కోఆర్డినేటర్ డాక్టర్ మహేందర్ రెడ్డి, డాక్టర్‌లు అలివేలు, మహేందర్, విజయ్ భాస్కర్ రెడ్డి, రామచంద్రం, వెంకటేశ్వర్లు,పెద్దిరాజు,అమల దేవి, మార్కండేయ, జ్యోతి, నరేష్, లావణ్య, శివ, శ్రీధర్, వెంకట రమణ, చాంద్ పాషా, సాయి రమేష్, జబ్బర్, తిరుపతి, ఖలీల్, మహేశ్వరి, రేణుక, నాగలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు

- జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ రంగనాథ్



నవతెలంగాణ-కొమురవెల్లి

మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదని సిద్దిపేట జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీస ర్ రంగనాథ్ అన్నారు. శుక్రవారం కొమురవెల్లి ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రంగనాథ్ మాట్లాడుతూ 'దేవతగా కొలవాల్సిన స్త్రీ మూర్తిపై అత్యాచార సంస్కృతి నేటి పరిస్థితుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలమన్నారు. ఇదే నినాదంతో ఐక్యరాజ్య సమితి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను ఏటా నిర్వహిస్తోందన్నారు. అనంతరం మండల విద్యాధికారి రమేష్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికీ తామేమీ తీసిపోమని మహిళలు చాటి చెప్తున్నారని కొనియాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్, ఆయమ్మకు, వంట మనిషికి రంగనాథ్, ఎంఈఓ లు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లావణ్య ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయులు కరుణ శ్రీ ,సత్యనారాయణ, శ్రీనివాస్, బాలరాణి, తిరుపతి , అర్పిత తదితరులు పాల్గొన్నారు


ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-చేర్యాల

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల పరిధిలోని కడవేర్గు ప్రాథమిక పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్‌ను తోటి ఉపాధ్యాయులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాసం ఉమారాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, ఆర్థిక స్వావలంబన సాధించిన నాడే అది సాధ్యపడుతుందని అన్నారు. నేటి సమాజంలో విద్యారంగంలో వస్తున్న మార్పుల కనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకొని భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థినీలకు సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు గొంటి బుచ్చయ్య, బండమీది అజయ్ కుమార్, వంగర వేణుగోపాల్, కొడిపల్లి ప్రశాంత్ కుమార్, అంగన్వాడీ ఉపాధ్యాయులు షకీలా, జి.కనికరం, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లన్న సాగర్ కాల్వ ద్వారా తిప్పారం చెరువు నింపాలి



నవతెలంగాణ-కొండపాక

కుకునూర్ పల్లి మండలం తిప్పారం గ్రామంలోనీ రాజన్న చెరువులోకి మల్లన్న సాగర్ కాల్వ ద్వారా నిళ్ల నింపాలని గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం గజ్వేల్ ఆర్డీవో చంద్ర కళను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి మీ సమస్యను పరిష్కరిస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సురేష్ గౌడ్, దెబ్బెట సామి, సాయికుమార్, మహేందర్ అంజయ్య లక్ష్మణ్ ,పోచయ్య ,కోరే చంద్రమౌళి , కోరేసిద్దులు, మహేందర్ రెడ్డి, కనకయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు

పరీక్షా కేంద్రాలను సందర్శించిన సీఐ

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ముస్త్యాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ మీడియట్ పరీక్షా కేంద్రాలను శుక్రవారం ఎస్ఐ పీ. నీరేష్‌తో కలిసి సీఐ ఎల్. శ్రీను సందర్శించి పరిశీలించారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గూర్చి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 బీ ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉందని ఆయన తెలిపారు.

సృష్టికి మూలం మహిళ..

- అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు
- అనురాగం ఆత్మీయతకు ఆమె
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సృష్టికి మూలం ఆమె. మానవ మనుగడకు ప్రాణం పోసి..తన ఒడిలో సహనంతో పంచే ప్రేమ, అనురాగం, ఆత్మీయత, నైపుణ్యాలు సమాజానికి పరిచయం చేస్తాయి..సమాజంలో జీవనగమనానికి గుర్తింపు తీసుకువస్తాయి. ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని నిపుణురాలిగా మానవ మనుగడ ప్రయోజనాలకు తీర్చిదిద్దే తీరు మహా అద్భుతం. కాలానుగుణంగా సమాజంలో ఎన్నో కష్టాలు, బాధలు అన్నింటిని తట్టుకుంటూ..జీవితగమనంలో ముందుకు సాగుతూనే అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ తమదైన శైలిలో కీలక పాత్రను పోషిస్తూ పలు రంగాల్లో రాణిస్తున్నారు నేటి మహిళలు. వ్యాపారం,రాజకీయం, సేవా ఇలాంటి ప్రతి రంగంలో తమదైన ముద్ర వేస్తున్నారు. అటు కుటుంబానికి, ఇటు వృత్తికి సమాన ప్రాధాన్యతనిస్తూ పురుషులు మాత్రమే చేయగలరనే భావనను పటాపంచలు చేస్తూ అవలీలగా అన్ని పనులు చేయగలరని మహిళలు నిరూపిస్తున్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లాలించే అమ్మగా, ఆప్యాయతను పంచే సోదరిగా, ప్రేమించే ప్రియురాలిగా, జీవితాంతం తోడుండే సహచరిగా ఎన్నో పాత్రలు పోషిస్తూ సృష్టికి ప్రతిరూపంగా నిలుస్తుంది మహిళ.

నవతెలంగాణ-బెజ్జంకి

అవని నుంచి అంతరిక్షం వరకు ప్రతి చోట తనదైన ముద్రవేస్తూ ముందుకు వెళ్తున్నారు మహిళలు. పలుచోట్ల లింగ వివక్ష ఆనవాళ్లున్న సంఘటనలు వేలుగుచూస్తూనే ఉన్నాయి. సామాజిక వెనుకబాటును తరిమికొట్టే శక్తిగా మహిళాలోకం స్వశక్తమవ్వాలి. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే ప్రగతికి మూలమనే నినాదంతో ఐక్యరాజ్య సమితి ప్రతి ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. మహిళలు పురుషులతో సమాన స్థాయికి చేరుకోకపోవడానికి విద్య, ఇతర అవకాశాలను పురుషులతో సమానంగా అందించకపోవడమే ప్రధాన కారణం. సామాజికాభివృద్ధిలో మహిళల శ్రమకు సరైన ప్రాధాన్యత లేకపోతే సమాజాభివృద్ధి చెందదని పలువురి సామాజిక వేత్తల అభిప్రాయం.

వెంటాడుతున్న పతుల వివక్ష...

నేడు ప్రభుత్వాలు రాజ్యాంగ దీపిక ప్రకారం మహిళలకు రాజకీయాల్లో 50 శాతం అవకాశం కల్పిస్తున్న వివక్ష మాత్రం నీడలా వెంటాడుతునే ఉందనే అపోహ మాత్రం తొలగిపోవడం లేదు. పదవులు సతులవే అయినా పెత్తనం మాత్రం పతులే కొనసాగిస్తున్నారనేది జగమెరిగిన సత్యం. రాజకీయాల్లో పదవులు కేవలం పేరుకు మాత్రమే అనే మహిళల అపోహలను మారుతున్న కాలానికనుగుణంగా తొలగించేల పురుషులు కృషి చేస్తే వారి మనోభావాలు దెబ్బతినకుండా తమదైన శైలిలో రాజకీయాల్లో రాణిస్తారు.

రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవాలి



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి. వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లోకి రావాలి. ప్రభుత్వం చేపడుతున్న రిజర్వేషన్లను మహిళలు సద్వినియోగం చేసుకున్నప్పుడే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుంది.

బాబాయి మాత, న్యాయవాది,బెజ్జంకి

ముందడుగుతో నేటి తరానికి దారి..



ఎన్నో అవంతరాలను, ఒడిదొడుకులను ఎదుర్కొని కుటుంబ రథాన్ని సాఫీగా నడపడం మహిళలకే సాధ్యం. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. కుటుంబంలోని బాధ్యతలను సక్రమంగా నెరవేర్చిన మహిళలు మరోక ముందడుగుతో నేటి తరానికి దారి చూపాలి.

కనగండ్ల జ్యోతి,కాంగ్రెస్ పార్టీ మహిళాధ్యక్షురాలు, బెజ్జంకి


ప్రతి విద్యార్థి ప్రయోజకులు కావాలి



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యార్థులు చిన్నప్పటినుండే చక్కగా చదువుకొని, తమ భవిష్యత్తు నిర్మించుకుని, ప్రతి ఒక్కరూ ప్రయోజకులు కావాలని చిన్నకోడూరు మండల విద్యాధికారి సత్తు యాదవరెడ్డి సూచించారు. చిన్నకో డూరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి, తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి, తమ తోటి పిల్లలకు పాఠాలు బోధించడం అభినందనీయమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు చక్కటి నడవడికతో, తాము కన్న కలలను నెరవేర్చుకునేందుకు కృషి చేయాలని సూచించారు. స్వపరి పాలన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమ అనుభవాలను అనుభూతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్వపరి పాలన దినోత్సవంలో డీఈవోగా సిహెచ్.నవనీత్, ఎంఈఓ గా డి.శ్రావణ్, కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పవన తనయ, ప్రధానోపాధ్యాయుడిగా ఎం.ప్రసన్న వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం శ్రీలత, తిరుపతిరెడ్డి, కవిత, లత, రజిత, నవ్య లావణ్య రేణుక, రాములు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-మర్కుక్: సీఎం సహాయంనిధి పేదలకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటు నిస్తుందని మర్కుక్ మాజీ ఎంపీపీ తాండ పాండుగౌడ్, మాజీ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు . శుక్రవారం మండల పరిధిలోని గంగాపూర్ గ్రామానికి చెందిన అబ్బసాని మల్లమ్మకు రూ.24 వేల సిఎం సహాయ నిధి చెక్కును గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్ యాదవ్, ఉపసర్పంచ్ జగదీశ్ సింగ్‌తో కలసి అందజేశారు. నాయకులు జంపల్లి బాలరాజు, పాములపర్తి కరుణాకర్ , రాంసింగ్, నారస్ సింగ్, బాలరాజు, తదితరులున్నారు

ఫోటో మార్ఫింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణపై ఫోటో మార్ఫింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలోని వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్, రూరల్, చిన్న కోడూరు పోలీస్ స్టేషన్లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూజల హరికృష్ణ భువనగిరి గిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో సంభాషిస్తున్న ఫోటో మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడాన్ని ఖండిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు పోలీస్ స్టేషన్లలో కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మీద, ఇంచార్జి పూజల హరికృష్ణ మీద తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కలీముద్దీన్, బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మి, షాబుద్దీన్, మంద పాండు, మంద వనజ, మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, ఏరాబోలు రాజి రెడ్డి, కేమ్మసారం రాజేష్ ఖన్నా, బైరి సాయి శేఖర్, జనార్దన్ రెడ్డి, అజమాత్, రాజు, పాల్గొన్నారు.

నేను ఎవరిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు : ఫ్యాబ్రికేటెడ్ వీడియోలతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్యారానగర్ డంపుయార్డు విషయంలో స్థానిక జేఏసీ నాయకులతో జరిగిన సమావేశంలో తాను కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేశానంటూ ఒక వీడియో వైరల్ కావడం పై ఆయన స్పందించారు. డంపుయార్డు విషయంలో జేఏసీ నాయకులతో మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గుమ్మడిదల ప్రజలకు సంపూర్ణ మద్దతు అందిస్తున్నారని వారికి సూచించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో తాను కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేశానంటు ఒక వీడియోను సృష్టించి కొన్ని యూట్యూబ్ ఛానల్స్ ప్రచారం చేయడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన వివరణతో పాటు కనీసం అందులో పాల్గొన్న వారి వివరణ తీసుకోకుండా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా వార్తలు ప్రసారం చేయడం సరి కాదని తెలిపారు. ఏ అంశంపై నైనా కుండబద్దలు కొట్టినట్లు మొహమాటం లేకుండా తన అభిప్రాయాన్ని చెప్పడం అందరికీ తెలిసిన విషయమేనని, ఇలాంటి ఫ్యాబ్రికేటెడ్ వీడియోలను ప్రసారం చేస్తే ప్రజల్లో జర్నలిజంపై నమ్మకం పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై న్యాయపరంగా ముందుకు వెళ్తామని తెలిపారు.

టెన్షన్ వద్దు.. పరీక్షలు ప్రశాంతంగా రాయండి

- డీఐఈఓ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ- దుబ్బాక

ఇంటర్ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దని, ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) కే.రవీందర్ రెడ్డి అన్నారు. పరీక్షలే జీవితం కాదని.. మున్ముందు అందమైన భవిష్యత్తు ఉంటుందని గుర్తు చేశారు. శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఇంటర్ పరీక్ష కేంద్రాలైన ఎస్ఆర్,వాగ్దేవి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, విద్యార్థులు పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు మంచి పేరు తేవాలన్నారు. అంతకుముందు మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. నీట్‌కు ఎంపికైన విద్యార్థులు సుభాష్, భానులను డీఐఈఓ రవీందర్ రెడ్డి అభినందించారు. ఆయన వెంట ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్ళు, ఇన్విజిలేటర్లు, పరీక్షల నిర్వహణ సిబ్బంది, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బంది ఉన్నారు.



సమాజంలో మహిళల గౌరవం కాపాడుకోవాలి

మున్సిపల్ మాజీ చైర్మన్ ఆకుల రజిత

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సమాజంలో మహిళల గౌరవం కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మున్సిపల్ మాజీ చైర్మన్ ఆకుల రజిత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలోని ధర్మ వీర యోగా శిక్షణ శిబిరం శిక్షకురాలు ఐలేని అనిత ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, మహిళలు రాజకీయాల్లో గాని ఉద్యోగాలలో ముందుండా లన్నారు. అనంతరం మాజీ చైర్మన్ ఆకుల రజితను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఐలేని అనిత ,మాజీ కౌన్సిలర్లు వాళ్ళ సుప్రజ, బోజు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE , AT: SIDDIPET
OS.NO.151 OF 2024

Between:
Umapathi Narayana Sharma S/o.late Umapathi Padmanabha Sharma Aged about 64 years, Occ:Rtd.Govt Employee R/o H.No. 1-5-1022/1, Father Balaiah nagar Alwal Alwal Mandal.M.M.Dist.-500015 ...Plaintiff

And

The Tahsildar, Mandal:Siddipet and another. ...Defendants

To:
All Concerned ...2nd Defendant

Please take notice that Plaintiff above named filed the above suit for Declaration of legal heirs, to declare the Plaintiff is the sole and surviving legal heir of his deceased mother Smt. Umapathi Vimala who died intestate on 01.04.2015 in respect of the Schedule Property bearing Plot No.104, adm. 150.0sq.yds and Plot No.105 Im.150.0sq.yds totalling 300 sq.yds in Survey No.313/A, situated at Chinna Gundavelly GP Chinna Gundavelli, Mandal: Siddipet Dist. TS bounded on the North by:Plot No.106; South by: Plot No.103; East by: Plot Nos.118 and 119 and West by:21ft wide road respectively. The above suit stands posted to 01.04.2025. I any person/s claiming to be the legal heir of the sad deceased, or having any objection in granting the said relief, may appear before the above snid court either in person or through his Advocate at 10.30 a.m. and submit your objections with documentary evidence, failing which, the matter will be heard and decided exparte.

(By order of the court).
Kolla Sanjeeva Reddy
Advocate,
Plot No.35, Rukmini Enclave, Sundaram colony, Macha Bollarum Sercunderabad-500010
Cell No.9246524030

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని రాంపురం గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంపురం గ్రామాన్ని మండలంలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు పేదల కల అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, మండల అధ్యక్షుడు కొమ్ము రవి, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ పాల్గొ న్నారు

ట్రాక్టర్ యాజమానుల ఇష్టారాజ్యం..!

- అధికారుల అనుమతుల్లేకుండా యంత్రంతో చెరువు మట్టి తరలింపు
- సీసీ రోడ్డు నిర్మాణానికంటూ బుకాయింపు





నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలోని పలువురు ట్రాక్టర్ యాజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అధికారుల అనుమతుల్లేకుండా బండ్ల చెరువు మట్టిని జేసీబీ యంత్రంతో యథేచ్ఛగా తరలిస్తున్నారు. మాకు గ్రామ పంచాయతీ అనుమ తులున్నాయని.. ఎవ్వరికి జంకాల్సిన అవసరం అంత కంటే లేదని..అధికార పార్టీకి చెందిన మా గ్రామ శ్రేణునికి చెబుతామని ట్రాక్టర్ యాజమానులు బుకా యించడం అక్రమ మట్టి తరలింపులో అధికార పార్టీ శ్రేణుల అండదండలున్నాయని స్పష్టమవుతున్నాయి. అక్రమాలను అరికట్టాల్సిన అధికార పార్టీ గ్రామ శ్రేణులు అక్రమాలకు తావివ్వడంపై పలువురు గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

గుత్తేదారు వ్యవహారణపై అగ్రహం..

మట్టి రోడ్డుపై ఏర్పడిన గుంతలను సంబంధిత గుత్తేదారు కొనుగోలు చేసిన మట్టితో చదును చేసి సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి. మట్టి రోడ్డుపై గుంతలను చదును చేయడానికి చెరువు మట్టిని వినియోగించడం వల్ల నిర్మించిన సీసీ రోడ్డు భవిష్యత్తులో నెర్రెలు భారీ ప్రజాధనం వృథా అయ్యే దుస్థితి నెల కొంటుంది. సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టకముందే సంబంధిత గుత్తేదారు నాణ్యత లోపాలకు తిలో దాకాలు దిద్దుతున్నాడని, సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపాలు తలెత్తే అవకాశముదని. .సంబంధిత అధికారులు చెరువు మట్టిని తొలగించి ప్రజా ధనం వృథా అవ్వకుండా నాణ్యతతో సీసీ రోడ్డు నిర్మా ణం చేపట్టేలా నిత్యం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని పలువురు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

మట్టి తరలించెందుకు ఎలాంటి అనుమతుల్లివ్వలేదు.

కరీం, పంచాయతీ కార్యదర్శి, కల్లేపల్లి.

గ్రామంలోని సీసీ రోడ్ల నిర్మాణానికి బండ్ల చెరువు మట్టిని యంత్ర సహాయంతో తరలించడానికి ట్రాక్టర్ యాజమానులకు, సంబంధిత గుత్తేదారుకు గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతుల్లివ్వలేదు. ఎలాంటి అనుమతుల్లేకుండా చెరువుమట్టి తరలింపుపై తహసీల్దారుకు సమాచారం అందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు చేపడుతాం.

వారంలో అందుబాటులోకి తెస్తాం

- కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ- దుబ్బాక

మున్సిపల్ కేంద్రంలోని రామసముద్రం చెరువుకట్ట వద్ద రూ.10 లక్షల వ్య యంతో ఏర్పాటు చేసిన మోడ్రన్ టాయి లెట్స్‌ను వారంలోగా అందు బాటులోకి తెస్తామని మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో కాకుండా.. పబ్లిక్ టాయిలెట్లనే వినియోగించుకోవాలని కోరారు. దుబ్బాకలోని రామసముద్రం చెరువును మేనేజర్ శ్రీనివాస్, ఏఈ శ్రీకాంత్‌లతో కలిసి కమిషనర్ పరిశీలించారు.చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను, చెట్ల కొమ్మలను వెంటనే తొలగించి బోరు మోటార్ ను బాగు చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఇంటి, నల్ల, వాణిజ్య పన్నులను సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ ప్రజలను కోరారు. ఆయన వెంట సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, వర్క్ ఇన్ స్పెక్టర్ బూస ప్రవీణ్,ఇంచార్జ్ శానిటరీ ఇన్ స్పెక్టర్ దిలీప్,పలువురున్నారు.

మహిళల చట్టాలని కఠినంగా అమలు చేయాలి

- మర్కుక్ డిప్యూటీ తహసీల్దారు భాగ్యరేఖ



నవతెలంగాణ-మర్కుక్

మహిళ రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్ని చట్టాలను తీసుకొచ్చినా, మహిళలపై దాడులు అగడంలేదు. మహిళల చట్టాలను కఠికంగా అమలు చేయాలి. మహిళలు కూడా ఇంకా మారాలి. మహిళ సాధికారత కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి. రాజకీయాలలో పురుష అధిపత్యం తగ్గించి, మహిళలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే వీలుగా చట్టాలను తీసుకురావాలి. మహిళల చట్టాలని కఠినంగా అమలు చేయాలి. సమాజంలో స్త్రీల పట్ల వివక్షతను విడనాడి, మహిళా చైతన్యం కోసం, పురుషులతో సమానంగా స్త్రీకి అవకాశాలు కల్పించడం కోసం చర్యలు తీసుకున్నప్పుడే మహిళా దినానికి సార్థకత లభిస్తుంది.

మహిళా చైతన్యం కోసం స్త్రీకి అవకాశాలు కల్పించాలి

- చేబర్తి క్లస్టర్ సిసి కవిత



నవతెలంగాణ-మర్కుక్

సమాజంలో స్త్రీల పట్ల వివక్షతను విడనాడి, మహిళా చైతన్యం కోసం, పురుషులతో సమానంగా స్త్రీకి అవకాశాలు కల్పించడం కోసం చర్యలు తీసుకున్నప్పుడే మహిళా దినానికి సార్థకత లభిస్తుంది. దేశవ్యాప్తంగా 18% నిరక్షరాస్యత ఉందని..ఇప్పటికీ లింగ వివక్ష భేదం ఉందన్నారు. మహిళలను తక్కువగా చూడడం..స్త్రీ..పురుషుల మధ్య తేడా చూస్తున్నారని చెప్పారు. వ్యక్తిగత విలువలు, విశ్వాసాలు మహిళా సాధికారతకు పునాదులు వేస్తాయన్నారు. గ్రామాల్లో 50% ఉన్న మహిళలకు ఎలాంటి అభివృద్ధి లేదని చెప్పారు. మహిళలకు అన్ని రకాలు సమాన హక్కులు రావాలని తెలిపారు. స్వేచ్ఛ, స్వతంత్రంతో పాటు ఆర్థిక సుసంపద కూడా మహిళలకు ముఖ్యమన్నారు. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో వాటా ఇవ్వాలని.. అప్పుడే స్త్రీ అన్నింటిలో రాణించగలదన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- ఎంపిడిఓ కార్యాలయాల ఎదుట ధర్నా





నవతెలంగాణ-తొగుట/నంగునూర్

గ్రామ పంచాయతీ కార్మికుల నిలిచిపోయిన బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. తొగుట ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎంపీడీఓకు వినతి పత్రం అందజేయగా, నంగునూర్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేశ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి.భాస్కర్, మహేశ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతి నెలా గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి 1 నుంచి వేతనాలు చెల్లిస్తామని ప్రకటించిన విధంగా వేత నాలు చెల్లించడం లేదని ఆరోపించారు. ఎస్టిటలో నిలిచిపోయిన బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. పంచాయతీల బ్యాంక్ ఖాతాలపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని, ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక్కపూట పని కల్పించాలన్నా రు. రాష్ట్రవ్యాప్తంగా 12769 గ్రామ పంచాయతీ లలో వివిధ రకాల పారిశుద్ధ్య పనులు చేస్తూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సేవలందిస్తున్న పంచాయితీ కార్మికుల శ్రమను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని 2025 జనవరి 1 నుంచి కార్మికుల వేతనాలను నేటికీ చెల్లించడం లేదని మండి పడ్డారు. 3 నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో కార్మికులు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయితీల అకౌంట్ నుంచి వేతనాలు చెల్లించేందుకు వీలు లేకుండా పంచాయితీల బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేయడం వల్ల కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా కార్మికుల వేతనాలకు బడ్జెట్ కేటాయించి, పంచాయితీల బ్యాంక్ ఖాతాల ఫ్రీజింగ్ లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు తక్షణమే వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కపూట పనికి ఉత్తర్వులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. తోగుటలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షులు మస్కూరి శంకర్, కార్మికులు నర్సింలు, స్వామి, భిక్షపతి, నర్స య్య, మల్లయ్య, పర్షయ్య, శ్యామలలు పాల్గొనగా, నంగునూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నాయకురాలు దేవులపల్లి బాల్ నర్సవ్వ మండల అధ్యక్ష కార్యదర్శులు దేవులపల్లి రాజమౌళి, చిట్యాల కనకయ్య, ఉపాధ్యక్షులు కనకవ్వ, కార్యదర్శి బాలయ్య పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: MEDAK DISTRICT:, AT: NARSAPUR
O.S.No.121 of 2024

Between:-
1.VARAKAVI SRIDHAR RAJU, S/o.V.Venkateshwar Raju,
2.VARAKAVI SAINATH RAJU, S/o. V.Venkateshwar Raju, ...Plaintiffs

AND

1.The Tahsilder, chilipichedu Mandal, Medak District.
2.Whomsoever it may concern, ...Defendants

To.
Whomsoever it may concern,
Take notice that the plaintiffs has filed the above suit for declaring them as legal heirs of LATE VARAKAVI KUSUMA RAJU respect of the properties i.e.,

SCHEDULE OF PROPERTY-A:
That the all agriculture land in sy. No. 451/A, admeasuring Ac.0-22 guntas, situated at chilapchedu village and mandal, medak district and bounded by: NORTH: Neigh bors land, SOUTH: Neigh bors land, EAST: Neighbors land and, WEST: Road

SCHEDULE OF PROPERTY-B:
That the all agriculture land in sy No. 448/A, admeasuring Ac.0-03 guntas, and 448/ఈ, admeasuring ac.0-22 guntas,situated at chilapchedu village and mandal, medak district and bounded by: NORTH: Neighbors land, SOUTH: Neighbors land, EAST: Neighbors land and WEST: Road

SCHEDULE OF PROPERTY-C:
That the all agriculture land in Sy. No. 441/ఈ, admeasuring Ac.0-085 guntas, situated at chilapchedu village and mandal, medak district and bounded by: NORTH: Neigh bors land, SOUTH: Neighbors land, EAST: Neighbors land and WEST: Neighbors land

SCHEDULE OF PROPERTY-D:
That the all agriculture land in sy. No. 450/A, admeasuring Ac.0-07 guntas, in sy. No. 450/ఆ, admeasuring Ac. 0-03 guntas, situated at chilapchedu village and mandal, medak district and bounded by: NORTH: Neighbors land, SOUTH: Neighbors land, EAST: Neighbors land and WEST: Road

SCHEDULE OF PROPERTY-E:
That the all agriculture land in Sy. No. 422/A/1, admeasuring Ac. 0-15 guntas, situated at chilapchedu village and mandal, medak district and bounded by: NORTH: Neigh bors land, SOUTH: Neighbors land, EAST: Neighbors land and WEST: Neighbors land.

SCHEDULE OF PROPERTY-F
That the all agriculture land in 449/A, admeasuring Ac.1-04 guntas, in sy.No.459/ఆ, admeasuring Ac.0-06 & in sy.No.460/AA, ad measuring Ac. 0-01 guntas, situated at chilapchedu village and mandal, medak district and bounded by: NORTH: Neighbors land, SOUTH: Neighbors land, EAST: Neighbors land and WEST: Neighbors land

SCHEDULE OF PROPERTY-G:
That the all agriculture land in sy. no. 410/ఈ, admeasuring Ac.1-05 guntas,, situated at Chilapchedu Village and Mandal, Medak District and bounded by: NORTH: Neigh bors land, SOUTH: Neighbors land, EAST: Neighbors land and WEST: Road

if any person/s have any objection/s, interest or any claim are hereby informed to appear before this Hon'ble court on 27.03.2025 at 10-30 a.m. either in person or through an advocate failing which the matter will be decided on the material available on record.

// BY ORDER OF THE COURT//
C.SHYAM SUNDER REDDY
A.MAHIPAL REDDY
P.SRAVANTHI, Advocates
Plot No.39, H. No.5-122/39, RR Homes, Ameenpur, Hyderabad. 502 032
Cell: 9908641239, 9701399439
COUNSEL FOR THE PLAINTIFFS

IN THE COURT OF THE HONORABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, SANGAREDDY DISTRICT AT : SANGAREDDY.
O.S. 144 of 2025

BETWEEN
Chintakunta Lalitha Archana and 2 others. ... Plaintiffs

AND

M.R.O. Ameenpur and 2 others ... Defendants

To,
All.others.concerned..

Whereas the Plaintiffs filed the aforesaid suit seeking declaration as the legal heirs of late Sairam Tejaswi Bodducharla before the aforesaid court. Any persons having any claim/s or objection/s with regards to the relief sought, in any manner whatsoever, are hereby notified to appear in the aforesaid court on **28.03.2025** at 10:30 a.m. either in person or through a pleader with all the relevant documents in possession on which they intend to rely in support of their claim. If you default on the specified date, the matter will be heard and adjudicated in your absence. Hence this NOTICE.

Schedule Property

1. All that is part and parcel of the residential house property situated in Plot No.95/Part B (North Side Part), to an extent of area admeasuring 207.35 Sq. Yds in Survey Numbers 898/అ, 898/ఇ1, 898/ఇ2, 898/ఇ3, 898/ఇ5, 898/ఇ6, 898/ఇ7, 898/ఈ1, 898/ఈ2, 910/అ, 910/ఆ, 910/ఉ, 910/ఇ, 910/ఈ, 910/ఓ, 911/అ, 911/ఆ, 911 /ఈ, 911/ఓ,911/ఇ,912, 913, 940/అ,940/ఆ, 941, 941/అ1, 941/అ2, 941/అ3, 941/అ4, 941/ఆ1,941/ఆ1/1,941/ఆ2, 941/ఇ, 941/ఈ, 941/ఓ, 941/ఓ/2, 941/ఓ10, 941/ఓ,ఈ, 941/ఓ3, 941/ఓ9,941/ఈ, 941/ఊ, 941/ఓ/3, 941/ఈ, 941/ఓ, 910/ఓ5, 911/ఓ4, 942/అ, 942/అ/1/1,9 42/ఆ, 942/ఇ, 943, 943/అ3, 943/ఆ1, 943/ఆ2, 943/ఇ, 944/అ, 944/ఆ, 944/ఇ, 944/ఈ, 945, 945/అ, 945/ఆ1, 945/ఆ2, 945/ఇ1, 945/ఇ2, 945/ఇ3, 945/ఈ, 946/అ, 946/ఆ,946/ఈ, 946/ఉ, 946/ఊ, 946/ఋ, 946/ఓ, 946/ఈ And 946/3, Uskabaavi Hamlet of Ameenpur Village and Mandal, Sanga Reddy District, bounded by **North:** Plot No. 94,**South:** Plot No.95/PartA,**East:** 40' Road, **West**: Plot No.100.
2. All that is part and parcel of the open plot bearing number Plot No. 17 admeasuring 150Sq. Yds in Sy. Nos. 574, 575, 576, 580, 581 and 585 of Nadergul Village, Balapur Mandal,R.R. Dist., Telangana – 501 510, bounded by **North:** Plot 16, **South**: Plot 16, **East:** Plot 24, **West:** Road

//By the order of the Honourable Principal Junior Civil Judge, SangareddyDistrict at Sanga reddy, dt:17.02.2025 in O.S. No. 144 of 2025 //

Ch. Mani Charan,
Advocate for Plaintiffs
#6-3-650, Somajiguda, Hyderabad, Telangana.
Ph: +91-7989459655.

నేను ఈరోజు గుర్తొచ్చానా?

- 30రోజుల తర్వాత ఇప్పుడొస్తారా..
- డంపింగ్‌యార్డ్ ఏర్పాటు ఆపాలని కోరుతూ వెళ్లిన మహిళలతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి!



నవతెలంగాణ-గుమ్మడిదల

'డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా 30రోజులుగా నిరసనలు జరుగుతుంటే.. ఈరోజు నేను గుర్తుకువచ్చానా? ఇన్ని రోజుల తర్వాత ఇప్పుడొస్తారా? ఇప్పుడు నా చేతిలో ఏం లేదూ.. డంపింగ్ యార్డ్ ఏర్పాటు ఏం చేసినా ఆగదు' అంటూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఖరాకండిగా చెప్పడం చాలా బాధాకరమని నల్లవల్లి, కొత్తపల్లి, ప్యారానగర్, గుమ్మడిదల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. డంపింగ్‌యార్డ్ ఏర్పాటును నిలిపివేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో పలు గ్రామాల మహిళలు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దగ్గరికి శుక్రవారం వెళ్లారు. ఈ సందర్భంగా '30 రోజుల తర్వాత ఎమ్మెల్యే గుర్తుకు వచ్చాడా.. మండల సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు అని చెప్పుకునే వారు ఎందుకు రాలేదు. లక్షల రూపాయలు దండుకున్న నాయకులు కనబడతలేరు.. ఇకపై నా చేతిలో ఏం లేదు. ఎంత పోరాటం చేసినా డంపింగ్ యార్డ్ ఏర్పాటు ఆగదు' అంటూ ఎమ్మెల్యే నిర్దాక్షిణ్యంగా మాట్లాడారని మహిళలు వాపోయారు. ఎన్నికల సమయంలో అక్కా, చెలి, అమ్మ, అన్న అంటూ మాట్లాడిన ఎమ్మెల్యే.. ఆపత్కాలంలో తన వద్దకు వెళ్లితే దురుష పదజాలంతో మాట్లాడడం సరికాదన్నారు. ప్రజాక్షేత్రంలోకి వచ్చినప్పుడు ఆయనకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సీపీఐ(ఎం), మండల జేఏసీ నాయకుల సహకారంతో డంపింగ్ యార్డ్ నిలిపివేసేంతవరకు పోరాటాన్ని ఆపబోమన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి డంపింగ్‌యార్డ్‌ను రద్దు చేయాలని కోరారు.

ఎమ్మెల్యే మాటలు బాధాకరం
- ఎన్నెల్లి శాంతమ్మ

మహిపాల్ రెడ్డి గెలుపు కోసం నేను అహర్నిశలు కష్టపడ్డాను. అలాంటి మేము ఆపదలో ఉన్నామని.. డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో జీవితాలతో నాశనమవుతా యని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తే.. తన చేతిలో ఏం లేదంటూ చెప్పడం సరికాదు. మహిళలు ఎంత ప్రాధేయపడినా ఎట్టి పరిస్థితుల్లో డంపింగ్‌యార్డ్ ఆగదంటూ పరుష పదజాలంతో మాట్లాడడం బాధాకరం.

తగిన గుణపాఠం చెబుతాం
- మాదిగ మాధవి

30 రోజుల తర్వాత ఎమ్మెల్యే గుర్తుకు వచ్చాడా అని ఆయన ప్రశ్నించడం సరికాదు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన.. సొంత నియోజకవర్గ ఎమ్మెల్యేకు తెలియదా అని అక్కడి వెళ్లిన తాము ప్రశ్నిస్తే.. మొట్టమొదట మీరు నా దగ్గరికి వస్తే సాధ్యమైనంత వరకు నిలిపివేసే దిశగా సహకారం ఉంటుండే అని చెప్పడం నిజంగా హస్యాస్పదం. అయినప్పటికీ ఉద్యమ స్ఫూర్తితో పోరాడుతాం. సమయం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెప్తాం.

మూఢనమ్మకాలను ప్రజల నమ్మవద్దు



నవతెలంగాణ-మద్దూరు

మూఢనమ్మకాలను ప్రజలు నమ్మి మోసపోవద్దని చేర్యాల సీఐ శ్రీను అన్నారు, దూల్మిట్ట, మండలంలోని జాలపల్లి, గ్రామంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కళాజాత బృందం ఆధ్వర్యంలో ప్రజలకు మూఢనమ్మకాలపై, సైబర్ నేరాలపై, గంజాయి మత్తు పదార్థాలు, బాల్యవివాహాలపై, ప్రజలకు గురువారం రాత్రి అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు గ్రామాలలో మూఢనమ్మకాలను నమ్మి మోసపోతున్నారని. మూఢనమ్మకాలను నమ్మవద్దని ఆయన తెలిపారు. సైబర్ నేరాల పట్ల అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. గంజాయికి యువత బానిసలు కావద్దని ఆయన కోరారు. తల్లిదండ్రులు పిల్లలకు బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై షేక్ మహబూబ్, మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్, పోలీస్ కళాజాత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే దూల్మిట హాస్టల్‌ను తెరిపించాలి

- ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి డిమాండ్ చేశారు

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ హాస్టల్ ను వెంటనే తెరిపించాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దూల్మిట హాస్టల్ ని సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దూల్మిటలో ఉన్న ఎస్సీ బాలల హాస్టల్ 50 నుంచి 60 మంది విద్యార్థులు హాస్టల్లో ఉండే వాళ్లు గత హాస్టల్ వార్డెన్ కుమారస్వామి వల్ల మూత పడ డం జరిగిందని ఆయన తెలిపారు, ప్రస్తుతానికి అక్కడ ఒక వాచ్మెన్ ని ఎవరు లేని నాలుగు గోడలకి కావలిగా పెట్టారు అని ఆయన తెలిపారు . ఇంచార్జ్ వార్డెన్ గా రాజయ్య ను నియమించిన అతను హాస్టల్లో పట్టించుకున్న పాపాన పోలే దని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్ప టికైనా పేద ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారి పిల్ల లు చదువుకునే విధంగా హాస్టల్లో వెంటనే ప్రారం భించా లని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తా మని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్య క్షులు తాడూరి భరత్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సుద్దాల నాయకులు ప్రసాద్, అరవింద పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సారూ.. పంటలు ఎండిపోతున్నాయి

- కాంగ్రెస్ పాలనలో రైతుల కన్నీటి బాధలు
- సీతారాం పల్లి, అంకంపేటకు నీళ్లు వదలండి
- ధర్నాలు రాస్తారోకోలు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు
- ఎండిన వరి పంటను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరంతో నీటిని వదిలి వరి పంటలను కాపాడాలని అని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు .శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలంలోని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు పరామర్శ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా సీతారాం పల్లి, అంకంపేట గ్రామాల్లో పర్యటించి యాసంగి పంటకు నీళ్లు లేక ఎండపోయిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులు రాజు కావాలనే ఉద్దేశంతో కాళేశ్వరం రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ నిర్మించి పంట పొలాలకు నీరు అందించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో ఉన్న నీళ్లను వదలకుండా పంటలు ఎండిపోతున్నా, రైతుల బాధ పట్టించుకోకుండా విదేశీ పర్యటన చేస్తున్నారని మండిప డ్డారు. రైతులను నమ్మించి ఓట్లు వేసుకొని గెలిచిన కాంగ్రెస్ పాలన రైతులకు ఎండిన పంటలను గుణపాఠం నేర్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిపారుదల శాఖ అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. నిత్యం రాష్ట్రంలో ఏదో ఒకచోట రైతు ధర్నాలు రాస్తారోకాలు చేస్తున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. ఎండిపోయిన పంట పొలాల రైతులకు సరైన నష్టపరిహారాన్ని ఇవ్వాలని, లేని పక్షంలో రాష్ట్రంలో మరో రైతు పోరాటానికి సిద్ధం కావాల్సి ఉంటుందని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీదేవి చంద్రావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్ వర్మ,సీనియర్ నాయ కులు మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డి,మాజీ సర్పంచులు ఉద యశ్రీ తిరుపతి, హంసకేతన్ రెడ్డి, దశరథం, తిరుపతి, పడిగే ప్రశాంత్, రాజశేఖర్ సంతోష్, మొగిలి, చెన్నారెడ్డి, భగవాన్ రెడ్డి, నర్సయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ స్థానానికి నర్సారెడ్డి ప్రయత్నం



నవతెలంగాణ-గజ్వేల్

ఎమ్మెల్యేల కోటా కింద ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించు కునేందుకు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ప్రయత్నాలు ప్రారంభిం చారు. మార్చి 10న ఎమ్మెల్సీల నామినేషన్ దాఖలు ఉండగా ఢిల్లీ స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చుట్టూ ఉన్న పెద్దలతో ఇప్పటికే పరిచయాలు ఉన్నాయి. స్థానికంగా గజ్వేల్‌లో ఎమ్మెల్యేగా మాజీ సీఎం కేసీఆర్ ఉండడంతో ప్రోటోకాల్ ప్రకారం స్థానికంగా అధికార పార్టీకి ఇబ్బందిగా మారింది. ఎమ్మెల్యేగా ఉన్న కేసీఆర్ నియోజ కవర్గానికి రాకపోవడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులకు ఎవరికి ప్రోటోకాల్ లేదు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఎమ్మె ల్యేల కోటా కింద ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకుంటే ప్రోటో కాల్ వచ్చే అవకాశం ఉందని నర్సారెడ్డి భావిస్తున్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకుపోయినట్టు తెలుస్తుంది. రాష్ట్రంలో నాలుగు ఎమ్మెల్సీ స్థానాల ను భర్తీ చేసేందుకు సీ ఎం రేవంత్ రెడ్డి పార్టీ అధిష్టానం దృష్టి సారించారు. ప్రోటో కాల్ ఉంటే ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకపోయే అవకాశం ఉంటుంది. ప్రోటోకాలు ఇబ్బందులు ఉండవు. వారం రోజు లుగా నర్సారెడ్డి హైదరా బాదు, ఢిల్లీలో తిష్ట వేసి ప్రయ త్నాలు చేస్తున్నారు. ఒకవేళ ఎమ్మెల్సీ గా నర్సారెడ్డిని ఎంపిక చేస్తే బలమైన కేసీఆర్‌కు దీటుగా ఉండే అవకాశం ఉంటుందని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తుంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చే అవకాశం ఉంటుంది. ఈ విషయాలన్నీ పార్టీ అధిష్టానం దృష్టికి నర్సారెడ్డితో పాటు ఆయన అనుచరగణం తీసుకెళ్లినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది.

అన్ని రంగాలలో సమన్యాయం కల్పించాలి

- కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎస్ఓ భాగ్యలక్ష్మి



నవతెలంగాణ-మర్కుక్

అవనిలో సగం.. ఆకాశంలో సగం, ఈ సమస్త సృష్టికి మూలం మహిళ, ఒకప్పుడు వంటింటికి మాత్రమే పరిమితం అనే భావన నుంచి.. ఇప్పుడు పరిమితులు లేని విశ్వ వ్యాప్తమైంది. గల్లీ నుంచి గగనయానం వరకూ ఆమె సాధించని ఘనతే లేదు. మహిళలు ఉన్నత శిఖరాలను చేరుకుని పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఇంతా రాణిస్తున్న మహిళలు ఇంకా నిత్యం అణచివేతకు గురవుతూనే ఉన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందున్నా సమానత్వం పూర్తిగా లభించలేదు. మరో వైపు చట్టసభల్లో సమానత్వం అంటూ అన్ని పేరుకే అనే చందంగా వ్యవస్థ సాగుతోంది. నిత్యం ఎక్కడో ఒకచోట మహిళలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. స్త్రీలు దేశంలో అణచివేతకు గురవుతూనే ఉన్నారు. ప్రభుత్వాలు, న్యాయవ్యవస్థలు మహిళల రక్షణకు చట్టాలు మరింత కఠినతరం చేయాలి. సమాజంలో మహిళల పట్ల ఆలోచించే విధానంలో మార్పులు రావాలి. అలా జరిగినప్పుడే స్త్రీలు సంఘంలో గౌవరం పొందుతారు. స్త్రీల పట్ల మగవారు ఆలోచించే ధోరణి మారాలి. అంగడి బొమ్మగా కాదు వారిలో అమ్మను చూడగలగాలి. సంఘంలో ఎక్కడికి వెళ్లినా గౌరవింపబడాలి. అప్పుడే, ఆ క్షణమే మహిళా సాధికారత సాధ్యమవుతుంది.

మల్లన్న హుండీ ఆదాయం రూ. 69 లక్షలు

15 రోజుల్లో రూ 69,11,633
ఆలయంలో హుండీల లెక్కింపు
నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ ఈవో కే.రామాంజనేయులు ఆధ్వర్యంలో హుండీలలోని కానుకలను లెక్కించారు. 15 రోజులలో మొత్తం రూ. 69,11,633 నగదు, 46 గ్రాముల బంగారు మిశ్రమ%శీ% , 5 కిలోల 200 గ్రా వెండి మిశ్రమం, 14 విదేశీ కరెన్సీ నోట్లు, 15 క్వింటాళ్ల బియ్యం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. పరిశీలకులుగా మెదక్ డివిజన్ ఇన్స్పెక్టర్ రంగారావు రాగ శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి సభ్యులు కానుకలను లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ వో బుద్ధి శ్రీనివాస్ ఆలయ పాలకమండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు శ్రీరాములు , సురేందర్, ఆలయ అధికారులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

మున్సిపల్ తొలి మహిళా చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ
నవతెలంగాణ-తూప్రాన్

ప్రతీ సంవత్సరం ప్రపంచ స్థాయిలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారని తూప్రాన్ మున్సిపల్ తొలి మహిళా తాజా మాజీ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ పేర్కొన్నారు.ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు.వివిధ ప్రాంతాలలో ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోందన్నారు. మహిళలలో సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సోవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైందన్నారు. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారన్నారు. కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని మహిళామణులకు, ఉద్యోగులకు, రాజకీయవేత్తలకు,మహిళలకు,గృహిణులకు, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

త్రిశక్తి క్షేత్రంలో ఎంపీ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్




గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ త్రిశక్తి ఆలయం ఎంతో తేజస్సుగా దర్శనమిస్తుందని మెదక్ జిల్లా ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు.శుక్రవారం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కండువాతో ఎంపీని సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ గజ్వేల్ మున్సిపల్ ఆలయాలకు పుట్టినిల్లుగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రకృతికి ప్రతిరూపాలైన గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషిని అందిస్తానని ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు.ఆధ్యాత్మిక భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని, తద్వారా మానసిక ప్రశాంతత దక్కుతుందన్నారు. కాగా మొదటగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, న్యాయవాది నలగామ శ్రీనివాస్, మా దాడి జస్వంత్ రెడ్డి, టేకులపల్లి రాం రెడ్డి, ఎల్లు రాంరెడ్డి, దేవులపల్లి మనోహర్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు,సంఘము అధ్యక్షులు రొట్టెల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కదుల్ల దేవేందర్,క్యాషియర్ శ్రీరాం కృష్ణ,మాజీ ఎంపీటీసీ పూదరి రాజలింగం,కాదుల్ల వెంకటయ్య,బెదరమైన మల్లేశం, కదుల్ల ఎల్లేషం,కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పదిలో మంచి ఫలితాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ మను చౌదరి..
నవతెలంగాణ-అక్కన్నపేట



ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేసి అందరికీ ఒక రోల్ మాడల్ గా నిలపాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. శుక్రవారం అక్కన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో పార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేసేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకున్న ప్రసిద్ధ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సిఈఓ, డైరెక్టర్లు, అధికారులతో జిల్లా కలెక్టర్ మన చౌదరి సమీక్షా నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఎఫ్పిఓల వ్యాపార లావాదేవీలు బలోపేతం చేయడానికి సూచనలు, మార్కెట్ సౌకర్యాలను అందించడం కోసం కృషికల్ప ఫౌండేషన్ వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృషి కల్పన ఫౌండేషన్ నిర్ణీత వ్యవధి లోపు మార్కెట్ సౌకర్యాలను పూర్తి స్థాయిలో నేర్చుకొని స్వతగా చేయగలగాలన్నారు. స్థానికంగా ఎలాంటి రకమైన పంటలు పండిస్తున్నారన్న విషయాలను తెలుసుకుని రాష్ట్రంలోని వివిధ మార్కెట్ ధరలను గూర్చి, అక్కడ ఉన్న వాతావరణ పరిస్థితులకు గుర్తించి ఎలాంటివి పంటలను ఎగుమతి చేయడం లాంటి విషయ పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలని తెలియజేశారు. ప్రతీ ఒక్క డైరెక్టర్ ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని, ఎలాంటి ప్రాసెసింగ్ యూనిట్లు పెడితే బాగుంటదో అన్వేషణ చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని అంతకపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పాఠశాలలో నిర్మాణ్ సంస్థ వారి సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేయనున్న కంప్యూటర్ లాబరేటరీ పనులను పరిశీలించారు. కంప్యూటర్ లాబరేటరీ పనులు పూర్తయ్యాయని 21 కంప్యూటర్లు పాఠశాలలో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నందున వచ్చే ఏడాది అధిక సంఖ్యలో విద్యార్థులు పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందానికి తెలిపారు. అనంతరం పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి జరగబోయే ఎస్ఎస్సి పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో జయరాం, మండల వ్యవసాయ అధికారిని తస్లీమా సుల్తానా లతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి సాగుతున్న అక్రమ మట్టి దందా

-వైకుంఠధామ కమాన్ ను టిప్పర్ ఢీ కొట్టడంతో యువకుడు మృతి
నవతెలంగాణ హవేలీ ఘనపూర్



అర్ధరాత్రి అక్రమంగా మట్టి దందా సాగడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు.హవేళి ఘనపూర్ మండల కేంద్రంలో అర్ధరాత్రి అక్రమట్టి తరలిస్తున్న సమయంలో వైకుంఠధామ కమాన్ కు టిప్పర్ ఢీ కొట్టడంతో అందులోని క్లీనర్ మృతిచెందిన సంఘటన హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో గురువారం అర్ధరాత్రి జరిగింది.స్థానికుల కథనం ప్రకారం హవేలీ ఘనపూర్ శివారులో గత వారం రోజులుగా అనుమతి లేని అక్రమ మట్టి దందా సాగుతుంది.గురువారం రాత్రి మట్టి లోడుతో వెళ్తున్న టిప్పర్ హవేలీ ఘనపూర్ స్మశాన వాటిక కమాన్ ను ఢీ కొట్టింది.టిప్పర్ వేగంగా వచ్చి





కమాన్ ను ఢీ కొట్టడంతో కమాన్ టిప్పర్ పై పడి అందులో ఉన్న మాంబోజి పల్లికి చెందిన మునవర్ (21) మృతి చెందాడు.తీవ్ర గాయాలైన క్లీనర్ కు అక్కడే ఉన్న వారు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.అర్ధరాత్రి కావడం ముందు ఉన్న కమాన్ ను గుర్తించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది.విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ జరుపుతున్నారు.డ్రైవర్ తుమ్మ నవీన్ పరార్ లో ఉన్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.మృతిని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.సంఘటన స్థలాన్ని హవేలి ఘనపూర్ తహసిల్దార్ సింధు రేణుక పరిశీలించారు.

కరెంటు షాక్ తగిలి మహిళా మృతి.

పొలం వద్ద కరెంటు వైర్ తగిలి అక్కడికక్కడే చెందిన మహిళ
గజ్వేల్ మండలం రంగంపేటలో ఘటన



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

పొలం వద్ద కరెంట్ షాక్ తగిలి మహిళా అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటన గజ్వేల్ మండలం రంగంపేట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన బోనగిరి బాలమణి (36) భర్త నర్సింలు తో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గత నాలుగు రోజులుగా భర్త జీవనోపాధి కోసం దుర్గమ్మ కథలు చెప్పేందుకు వేరే గ్రామానికి వెళ్ళాడు. పోలం వద్ద స్వీట్ కార్న్ మొక్కజొన్న పంటకు నీళ్ల కట్టేందుకు ఉదయం వెళ్ళింది. ఎంతసేపైనా తిరిగి రాకపోవడంతో తన తల్లి రాలేదని కుమారుడు వెళ్లి చూశాడు. అప్పటికే అక్కడే ఉన్న కరెంటు వైర్ కాలుకు తగిలి మృతి చెందింది. ఆ విషయాన్ని చూసిన కుమారుడు బోరుమని విలపించాడు. పక్కనే ఉన్న స్థానికులను పిలిచి విషయాన్ని చెప్పాడు. వెంటనే స్థానికులు గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం ఎలా జరిగిందని ఆరా తీశారు. వెంటనే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ మార్చురికి తరలించారు. కాగా మృతురాలి నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిరుపేద కుటుంబంలో జీవనం కొనసాగిస్తున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని భర్త నర్సింలు కోరారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రజ్ఞాపూర్ లో త్రిశక్తి దేవాలయం అమ్మవార్లను మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం ప్రజ్ఞాపూర్ లోని దేవాలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ అంగరంగ వైభవంగా ముదిరాజులు అమ్మవార్ల పండుగ జరపడం సంతోషకరమన్నారు. అమ్మవార్ల దేవాలయ ప్రాంగణం ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉందన్నారు. ఆలయానికి తమ వంతు సహాయ సహకారాలు ప్రభుత్వంతో మాట్లాడి చేస్తానన్నారు. ఆలయానికి 300 మీటర్ల సిసి రోడ్డు కావలసి ఉందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వానికి విన్నవిస్తానని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రొట్టెల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కదుల్ల దేవేందర్, శ్రీరామ్ కృష్ణ,బెదరమైన మల్లేశం, మాజీ ఎంపీటీసీ పూదరి రాజలింగం, ఎల్లా మల్లేశం నందాస్ ప్రభాకర్, శాంతి వీర్, ఎల్ల శ్రీనివాస్, ఎల్ల వెంకటేశం, కాటుక కళ్యాణ్, బోయిని కుమార్, కాటు రాజు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు మానవాళికి దిక్సూచి

జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్



నవతెలంగాణ-సిద్ధిపేట

మహిళలు మానవాళికి దిక్సూచి అని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ సి సి యూనిట్ ఆధ్వర్యములో 9వ తెలంగాణ ఎన్ సి సి బెటాలియన్ ఆదేశాల మెరకు మహిళా దినోత్సవ వేడుకలకు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు మూడు రకాల స్వేచ్ఛలు పొందాలని పిలుపునిచ్చారు. భౌతిక స్వాతంత్ర్యం, ఆర్థిక స్వేచ్ఛ, భావోద్వేగ స్వేచ్ఛ ఉండాలనీ ఆకాంక్షించారు. అమ్మాయిలు ఎన్‌సిసి యూనిఫాంలో ఉండటాన్ని చూసి తన ఐపిఎస్ రోజులను గుర్తుకు తెచ్చుకున్నారు. ఎన్‌సిసి ద్వారా ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలనీ పిలుపునిచ్చారు. భావి తరాలకు మహిళలు మార్గదర్శనం కావాలనీ సుచించారు. వివిధ జాతీయ స్థాయి ఎన్ సి సి క్యాంపుల్లో అద్భుత ప్రదర్శన చూపిన ఎన్ సి సి గర్ల్ క్యాడెట్లను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా జి సునీత ఎన్ సి సి గర్ల్ క్యాడెట్ల విజయాల గురించి, కాలేజీ మహిళా సాధికారత గురించి వివరించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమములో కళాశాల ఎన్ సిసి కేర్ టేకర్ బి కృష్ణయ్య, పరీక్షల నియంత్రణాధికారి డా. గోపాల సుదర్శనం, డా. మామిద్యాల శ్రీనివాస్, అధ్యాపకులు, ఎన్ సి సి క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా గ్రామదేవతలకు బోనాలు.

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రజ్ఞాపూర్ మూడవ వార్డులో అంగరంగ వైభవంగా బోనాలు తీశారు. శుక్రవారం వార్డులో బోనాల సందడి నెలకొంది. ప్రతి ఇంటి నుండి బోనమెత్తి అమ్మవార్లకు అర్పించేందుకు పురవీధుల గుండా శివసత్తుల ఆధ్వర్యంలో బోనాలు సందడి కనిపించింది. ప్రజ్ఞాపూర్ లోని పోచమ్మ ఆలయం వద్దకు డబ్బు వాయిద్యల మధ్య శివశక్తుల కోలాటం నడుమ బోనాల పండుగ నిర్వహించారు.

వేసవిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

విద్యుత్తు శాఖ రూరల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి
నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మెదక్ జిల్లా వ్యాప్తంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా వేసవికాలంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని విద్యుత శాఖ రూరల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని కూచన్ పల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ లో కోటి రూపాయలతో కొత్త పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఛార్జింగ్ చేసి ఆయన ప్రారంభించారు. మండల పరిధిలోని నాగపూర్ సబ్ స్టేషన్ లో కొత్త 11 కెవి సుల్తాన్ పూర్ ఫీడర్ ను 20 లక్షల రూపాయలతో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ సూపర్ డెంట్ ఇంజనీర్ ఎస్ ఇ శంకర్, ఏ డి ఏ మోహన్ బాబు, ఏ ఈ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యారు

బీ జే పీ రాష్ట్ర నాయకులు జస్వంత్ రెడ్డి.
నవతెలంగాణ-గజ్వేల్

ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీలు కుమ్మక్కై బీ జే పీ ని ఓడించాలని ప్రయత్నాలు చేస్తే విద్యావంతులు ఉపాధ్యాయులు చెంపపెట్టు లాంటి సమాధానం ఇచ్చినట్లు బీ జే పీ రాష్ట్ర నాయకులు జస్వంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టేకులపల్లి రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీని ఓడించడానికి కెసిఆర్ విశ్వ ప్రయత్నాలు చేసిన ఫలించలేదన్నారు. రానున్న మున్సిపాల్, మండల పరిషత్, సర్పంచ్ ఎన్నికల్లో బీ జే పీ బలపడుతుందని బలమైన క్యాడర్‌ను నిర్మించుకుంటుందన్నారు. సిద్దిపేట జిల్లా పరిషత్ స్థానాన్ని కైవాసం చేసుకుంటామన్నారు. గజ్వేల్, తూప్రాన్ మున్సిపాలిటీ తో పాటు తొమ్మిది మండలాల్లో మండల పరిషత్లను జెడ్పిటిసి లను గెలుచుకుంటామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం చేస్తున్నామని వారు చెప్పారు. కెసిఆర్ నిర్లక్ష్యం వల్ల గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడుతుందని వారు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీ జే పీ నాయకులు లక్ష్మీ నరసింహ రెడ్డి, చౌదరి, ఐల మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్‌లో జ్యోతి సంతోష్ కుమార్‌ల వివాహం, శుభం గార్డెన్ లో వరుణ్ తేజ్ వర్షిక ల వివాహానికి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు వాళ్ల సుప్రజా నవీన్, బోజ్జా హరీష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవడంతో బిజెపి సంబరాలు

నవతెలంగాణ- రాయపోల్

ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ నియోజకవర్గంలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలో బిజెపి పార్టీ అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా సంబరాలు నిర్వహించడం జరిగిందని బిజెపి రాయపోల్ మండల అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బీజేపీ అభ్యర్థులు గెలుపొందుతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమవుతుందని, రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో యెల్కల్ భూత్ అధ్యక్షులు సింగరాతి స్వామి, వెంకటేష్, నాయకులు బర్కం శ్రీనివాస్, జాల లింగం, పేర్క ప్రసాద్, జాల అనిల్,వడ్లకొండ ప్రవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుతిరుగుడు సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ

-వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు.
నవతెలంగాణ-రాయపోల్

వ్యవసాయ పరిశోధన క్షేత్రం తోర్నాల ప్రొద్దుతిరుగుడు సాగులో అధిక దిగుబడుల కొరకు మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగిందని తోర్నాల వ్యవసాయ పరిశోధన క్షేత్రం ప్రధాన శాస్త్రవేత్త డా.ఎస్. శ్రీదేవి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో "ప్రొద్దుతిరుగుడు సాగులో మేలైన యాజమాన్య పద్ధతుల పై శిక్షణా కార్యక్రమం మరియు క్షేత్ర దినోత్సవం" నిర్వహించడం జరిగింది. డా. ఎస్. శ్రీదేవి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో యాసంగిలో ప్రొద్దుతిరుగుడు పంటను దాదాపుగా 11 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో ప్రొద్దుతిరుగుడు పంట సాగు విస్తీరణం పెంచడంలో వ్యవసాయ పరిశోధన స్థానం, తోర్నాల యొక్క పాత్రని వివరించారు. అలాగే ప్రొద్దుతిరుగుడు పంట విస్తీర్ణం తగ్గడానికి గల కారణాలను రైతులను అడిగి తెలుసుకొని, పంట దిగుబడి పెరగడంలో విత్తన ఎంపిక, విత్తే పద్ధతి, విత్తే దూరం, ఎరువులు మరియు నీటి యాజమాన్యం, తాలు గింజలు ఏర్పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి భారతీయ నూనెట గింజల పరిశోధన ప్రధాన శాస్త్రవేత డా. పి.ఎస్.శ్రీనివాస్, రాజేంద్రనగర్ శాస్త్రవేత్త డా. శశికళ, టి.ఎన్.ఏ.యు కోయంబత్తూర్ శాస్త్రవేత్త డా. సెంథిల్ వేల్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తోర్నాల పరిశోధన స్థానం వారి ఆధ్వర్యంలో రైతులకు ఇచ్చిన తిల్హన్ టెక్ సన్ హెచ్ 1 ప్రొద్దుతిరుగుడు రకంను పరిశీలించడం జరిగింది. చివరిలో ప్రథమశ్రేణి క్షేత్ర ప్రదర్శనలో భాగంగా రైతులు పొలాలను సందర్శించి ప్రొద్దుతిరుగుడు పంటలో క్షేత్ర పరిశీలన చేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారి కవిత, మంతూర్ గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు ఆలోచనలకు తావియ్యద్దు

హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్
నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

చదువుకునే సమయంలో విద్యార్థులు ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదని హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పోతరం ఎస్ గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి, సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల పై హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, హుస్నాబాద్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు పెద్దపీట వేసినట్లు తెలిపారు.తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలన్నారు.సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని సూచించారు. చదువు ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చున్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వీణచందన, అధ్యాపకులు హుస్నాబాద్ షీ టీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో మార్ఫింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు
నవతెలంగాణ - సిద్దిపేట

కొందరు వ్యక్తులు నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ రాజకీయ ఎదుగుదల ఓర్వలేక, అతనిని రాజకీయంగా ఎదుర్కొలేక తప్పుడు ప్రచారాలు చేస్తూ తప్పుడు మార్ఫింగ్ ఫోటో లు చేస్తూ సోషల్ మీడియా లో పోస్టులు పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద ఇంచార్జి పూజల హరికృష్ణ మీద తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు పోలీసు అధికారులను కోరారు. శుక్రవారం చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా లో పోస్ట్ చేయడాన్ని ఖండిస్తూన్నమని, మార్ఫింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వనజ, యాదగిరి, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాను అమలు చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను పూర్తిస్థాయిలో అమలు చేయాలని మాజీ కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అధికారం కోసం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని ఆయన అన్నారు. పెళ్లిళ్లు చేసుకునే యువతులకు తులం బంగారం లక్ష రూపాయల నగదు విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంకు గుర్తుందా అని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మట్టి రోడ్లకు నిధులు మంజూరు చేసి సిసి రోడ్లు వేయాలని ఆయన కోరారు. కెసిఆర్ నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి చెందిందని ఆయన గుర్తు చేశారు.

చెక్‌డ్యాం నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో మోయతుమ్మెదవాగు వద్ద చెక్‌డ్యాం నిర్మాణ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇరిగేషన్ శాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా చెక్‌డ్యాం నిర్మాణ పనితీరును పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అలాగే నాణ్యతతో కూడిన పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సుమతీ, డీఈ రేష్మ, ఏఈ రవీష్, గ్రామస్థులు, తదితరులు ఉన్నారు.

చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయుత

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో పదోతరగతి వరకు తమతో పాటు 2001 ఎసెస్సీ బ్యాచ్‌లో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు చిగురుమామిడి మండలం రేగొండ గ్రామానికి చెందిన చెంచల సంపత్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబానికి చిన్ననాటి మిత్రులు బాసటగా నిలిచారు. ఈ సందర్భంగా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో సామాజిక మాధ్యమాలలో గ్రూప్‌గా ఏర్పడి ఒక లక్ష రూపాయలను సేకరించి మృతుని ఇద్దరు కూతుర్ల పేరున ఫిక్స్ డిపాజిట్ చేసి కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే మిత్రుడి కోల్పోవడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు. మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహకారం అందంచడం పట్ల గ్రామస్థులు, పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎద్ల రమేష్, కనకం రమేష్, ఆరె కిషోర్, వేల్పుల మహేష్‌బాబు, బందెల అజయ్, వేముల శ్రీనివాస్, మేకల సంపత్, మేకల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువకు రైతులు సహకరించాలి

- రెవిన్యూ డివిజనల్ అధికారి రామ్మూర్తి
నవతెలంగాణ-కోహెడ

గౌరవెల్లి ప్రాజెక్టు కింద కాలువ నిర్మాణ పనులకు భూములు కోల్పోతున్న రైతులు ప్రభుత్వానికి సహకరించాలని హుస్నాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని వింజపల్లి గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువను ఉద్దేశించి రైతులకు అవగాహన కల్పించారు. రైతుల బావులు, బోరు బావులు, చెట్లు, తదితర వాటికీ ప్రత్యేక పరిహారం అందిస్తామన్నారు. ప్రాజెక్టు ముంపు బాధితులకు ఎలాగైతే పరిహారం అందిందో అదే విధంగా కాల్వతో భూమి కోల్పోయిన రైతులకు ఇప్పటి మార్కెట్ రేటు విలువకు మూడిరతలు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. అలాగే రైతుల నుండి సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి సందేహాలు సమస్యలు ఉన్న ఆఫీసులో కానీ నేరుగా కానీ కలవవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేఖ, ఏసీపీ వాసాల సతీష్, భూసేకరణ నాయబ్ తహశీల్దార్ అరవింద్, గిర్దావర్ ఎల్లయ్య, డీటీ దేవెంద్ర, రెవెన్యూ అధికారులు, పోలీసులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులై..

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుండారం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠ్యంశాలు బోధించారు.డీఈఓగా సంజన,ఎంఈఓగా రితీష, ప్రధానోపాధ్యాయురాలిగా చతురక్ష విధులు నిర్వర్తించారు.అనంతరం ఉపాధ్యాయులుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉంద్రాళ్ల తిరుపతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్,శిరీష పాల్గొన్నారు.

నిబద్ధతతో చదివితే ఉత్తమ పలితాలు..

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయ విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళికపై శుక్రవారం సివిల్స్ మార్గనిర్దేశకులు నారోజు శంకరాచారి అవగాహన కల్పించారు.పాఠ్యంశాలను నిబద్ధతతో చదివి పట్టు సాధించినప్పుడే ఉత్తమ పలితాలు సాధించవచ్చునని శంకరాచరి తెలిపారు.విద్యాలయ బోధన సిబ్బంది పాల్గొన్నారు.

దేవక్కపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం..

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో రూ.10 లక్షల ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులు,సమక్క సారలమ్మ ఆలయ ఆలయ దారి పనులకు శుక్రవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు సొల్లు అజయ్ వర్మ బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల రెడ్డి,మండలాధ్యక్షుడు కొలిపాక రాజు,పలువురు బీజేపీ శ్రేణులతో కలిసి శంకుస్థాపన చేసి పనులకు శ్రీకారం చుట్టారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో ఆలయ దారి పనులకు శ్రీకారం చుట్టినట్టు మహిపాల్ రెడ్డి తెలిపారు.ఆలయ చైర్మన్ జంగిడీ సంజీవ రెడ్డి, మండల నాయకులు సంగ రవి,సాన వేణు,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు రసమయి పరామర్శ

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనారోగ్యానికి గురైన గుగ్గిళ్ల మాజీ సర్పంచ్ నాగభూషన్ పరామర్శించారు. మండల,గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జన్మనిచ్చు జనని రా.. అమ్మ

మాసిపోదు చేసిన గాయం...
నవతెలంగాణ-తూప్రాన్

మాసిపోదు చేసిన గాయం
మానవతకు తీరని శాపం
మానవులై పుట్టిన మీరు
దానవులై తిరిగే తీరు
సహించదులే సమాజం
భరించదులే మహిళా లోకం...2
మాతృత్వపు మమకారాలను
మసిజేసిన మూఢబుద్ధులు
మందబలం మాదే మాదని విర్రవీగే
వీధి కుక్కలు ... "మా "

జన్మ నిచ్చు జనని రా అది
ఋణం తీర్చ జన్మ చాలది
రక్త మాంస మదమెక్కిందా
మంద బుద్ధి మతి తప్పిందా
నీచ కృత్య ఘో..ర కలిలో
కళ్ళు పొరలు మాయ కమ్మెనా
మనిషివన్న స్పృహనే లేక
మంటగలుపె మానవత్వం.... "మా "

అధికారం అహంకారం
ధనదాహం దుర్మార్గం
పదవి కాదు నీకు ముఖ్యం
ధర్మ పాలనే సత్యం
కోటలన్ని కూలిన నాడు
కండబలం కరిగిన నాడు
కనిపించును కర్మ ఫలితం
వినిపించును మరణఘోష.... "మా "

వ్యాపారం కాదు జీవనం
వ్యామోహం కాదులే సుఖం
కార్పొరేట్ కాళ్ల కింద పడి
కనుమరుగవు భవి తవ్యం
కుల మతాల కుమ్ములాటలు
వర్గ పోరు వైశమ్యాలు
పెంచి పోషించిన గాని
వంచనతో ముంచిన గాని
కన్నతల్లి కన్నీళ్లు ఇల
కాటికంపుటే నిత్యం.... "మా "
పాట రచన.



పద్మ ఉప్పల,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాయపల్లి,
తూప్రాన్ మండలం.

ఉత్సవాలకు ముస్తాబైన వీరభద్ర స్వామి ఆలయం

నవ తెలంగాణ -రాయపోల్



రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ప్రసన్న వీరభద్ర స్వామి ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు గంగాధర్ తెలిపారు. మొదటిరోజు శనివారం పుణ్య వాచకము, అఖండ దీపారాధన, అంకుర ఆరోపణ, గణపతి హెూమము పూర్ణహుతి, రుత్విక్వర్ణన.

రెండవ రోజు ఆదివారం అన్నపూజ, ఆకుల పూజ సాయంత్రం ఉమామహేశ్వర కళ్యాణం, పొన్నసేవ, సుంకు, భద్రకాళి పూజ.

మూడవ రోజు సోమవారం తెల్లవారుజామున అగ్నిగుండాలు, స్వామివారి రథోత్సవం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నారు. మూడు రోజులపాటు ప్రసన్న వీరభద్ర స్వామి ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అర్చకులు గంగాధర్ తెలిపారు. కాబట్టి వడ్డేపల్లి గ్రామంతో పాటు దొడ్లపల్లి, వీరారెడ్డిపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు స్వామివారికి చెల్లించుకోవాలన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- డీఈవో శ్రీనివాస్ రెడ్డి





నవతెలంగాణ-దుబ్బాక

త్వరలో ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని, ఒక ప్రణాళికను రూపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేటలో జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలను ఎంఈఓ జోగు ప్రభుదాస్‌తో కలిసి డీఈవో శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. 9, 10వ తరగతి విద్యార్థులను జీకే, కరెంట్ అఫైర్స్, పాఠ్యాంశాల్లోని కొన్ని ప్రశ్నలను అడిగి సమాధానాలు రాబ ట్టారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం అందించడం లేదంటూ ఎండీఎం వర్కర్స్ పై అసహనం వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా బిల్లులు పెండింగ్‌లో లేవని.. ప్రతీ నెలా బిల్లులు వస్తున్నా, జీతాలు పెరుగుతున్నా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఎందుకు అందించడం లేదంటూ నిలదీశారు. వంటలు నాసిరకంగా ఉన్నాయని, పలువురు విద్యార్థులు తమ ఇళ్ళ వద్ద నుండే టిఫిన్ బాక్సులు తెచ్చుకుంటున్నట్లు తన పరిశీలనలో గుర్తించానన్నారు. ఇలాంటివి పునరావృతమైతే వెంటనే తొలగిస్తామని హెచ్చరించారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ఎండీ.సాదత్ అలీ,పాఠశాల ఉపాధ్యాయ బృం దంతో కలిసి డీఈఓ శ్రీనివాసరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు దుబ్బాకలోని విభిన్న ప్రతిభావంతుల పాఠశాలను (భవిత కేంద్రాన్ని) డీఈవో సందర్శించారు. విద్యార్థుల మానసిక పరిస్థితిని తెలుసు కున్నారు. పలు ఎక్కాలను అడిగి విద్యార్థుల నుంచి సమా ధానం రాబట్టారు. ప్రతి గురువారం ఫిజియోథెరఫీ అందు తుందా.. లేదా.? అని ఆరా తీశారు. సిద్ధిపేట జిల్లాలో ఏడు భవిత కేంద్రాలున్నాయని, దుబ్బాకలోని భవిత కేంద్రంలో ప్రస్తుతం 15 మంది విభిన్న ప్రతిభావంతులు చదువు తున్నారని వివరించారు. ఆయన వెంట ఎంఈఓ ప్రభుదాస్, భవిత కేంద్రం ఐఈఆర్పీలు ఎస్.రమ, పీ.యాదగిరి, తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మద్దూరు : మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన నారదాసు రమేష్, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుని కుటుంబానికి గాగిల్లాపూర్ గ్రామ రాజకీయ చర్చ వేదిక వాట్సప్ గ్రూప్ ద్వారా రూ.50 వేలఆర్థిక సాయం, క్వింటల్ 25 కిలోల బియ్యాన్ని అందించి గ్రామస్తులు మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా అనారోగ్యంతో రమేష్, బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలనే ఒక దృఢ సంకల్పంతో గాగిలాపూర్ రాజకీయ చర్చ వేదిక వాట్సప్ గ్రూపు ద్వారా అతని కుటుంబ పరిస్థితిని గ్రూపులో పెట్టడంతో గ్రామస్తులు మానవత్వంతో చేయూతనిచ్చి ఆర్థిక సాయం చేసి ఆదుకున్నట్లు వారు తెలిపారు. వాట్సప్ గ్రూప్ ద్వారా స్పందించి మానవత్వం చాటిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు. ఇంకెవరైనా ఆర్థిక సాయం చేయాలనుకున్నవారు. 9618488804 అను నంబర్ కు ఫోన్ పే గూగుల్ పే, చేయవచ్చన్నారు.

ఇంకెన్నాళ్ళు..

ఎన్నాళ్ళూ ఓ పడతీ తిడితే పడుతుంటావు
ఎన్నాళ్ళూ ఓ పడతీ పడుతూ లేస్తుంటావు
తెగువచూపి ఓ మగువ తెగనరుకూ నరకసురుల
ఓ నారీ ఝాన్సిరాణి వారసురాలివి నువ్వు
ఆదిశక్తిఅంశానివి రుద్రమ ప్రతిరూపానివి
కామంతో నిను కబళింప చూసే కాకులను కాల్చెయ్యి
ప్రేమంటునిను వేదించే చీడలను చిదిమెయ్యి
వావీ వరుసలు మరిచి వంకర చూపులు చూస్తె
ఎముకలన్నీ విరిచి రాబందులకేస్తమంటు
పురుషుడితో మీ పుట్టుక తక్కువేమి కాదంటు
దిక్కులన్ని పగిలేట్టు నినదంచూ నీ గొంతుతొ..
అమ్మలా ఆప్యాయత పంచేది ఆడదని
ఆలియై అనురాగం పెంచేది అబలేనని
ఇంటికి దీపమయ్యి వెలుగు పంచుతామంటూ
చెరబట్టచూస్తెమమ్ము మీ పాలిట కొరివౌతామంటూ
దిక్కులన్ని పగిలేట్టు పాడు ఈ "నిర్భయ" గీతం
రాబోయే కాలంలో ఈ రాక్షసక్రీడిట్లె కొనసాగితె
ఆడదాని ఆచూకీ వెదికినాదొరకదంటు
ఆప్యాయత పంచేందుకు అనురాగం పెంచేందుకు
అమ్మా ఆలీ చెల్లి ఒకనాడుండేవారంటూ
చరిత్రలో చదువుకునే రోజే వచ్చిననాడు నదులన్నీ
ఏకమయ్యి నరుడుండే చోటల్లా నాన్పివేసి ఈ సృష్టిని
నాశనమే చేస్తయంటు దిక్కులన్ని పగిలేట్టు నినదించూ
నీగొంతుతొ నిరూపించు నువ్వేంటో..
రావణుడూ కీచకుడు రాక్షసుడెవడైన గాని
మహిళలతో పెట్టుకుని మట్టిలొ కలిసారంటు
నిండు సభన ద్రౌపదినీ అవమానింప చూసిన
అన్నదమ్ముల ఆయుష్షు ఆఖరికీ ఆరింది
ఆడదాన్ని ఆటబొమ్మగ చేసిన రాజ్యాల్లో
రాళ్ళవర్షమే కురిసి రాజుల ప్రాణాలెగాక
పట్టించుకోని ప్రజలందరి పాపాలను లెక్క కట్టి
నరకానికి సాగనంపి సంబరాలె చేస్తమంటు
దిక్కులన్ని పగిలెట్టూ నినదంచూ నీగొంతుతొ
తెరిపించు మూసుకున్న కళ్ళను నీ వెలుగుతో
చరిత్ర చెప్పిన సత్యం..!
ఆడపిల్ల పుట్టిందని అమ్మల పై అపవాదు వేసి
కనుతెరవని పసిపాపల కాటికి పంపాలని చూసె
కడుపు నుండి రాకముందె స్కానింగులు తీసుకుంటు
కన్నబిడ్డను సైతం కడతేర్చాలని చూస్తే
తలిదండ్రుల తాటతీసి తలకొరివి పెద్తమంటు
ముళ్ళకంచెలపైన మురికి కూపాలలోన
పసిగుడ్డును వదిలేసే పారవేసె పడతులార
మాతృమూర్తి ప్రేమకు మచ్చమీరు తీసుకువచ్చి
మానవ జన్మను మీరు మలినం చెయొద్దంటూ
ముద్దుమురిపాలెరుగని పసిపాపల ప్రాణంతో
చెలగాటమే ఆడుకుంటె చంపేస్తాం మిమ్మంటూ
ఈ జోల పాటపాడుకో చిట్టి తల్లి మాటనేర్చి!

రచన :నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టు శ్రీధర్ : 9032181596

ఎకరానికి 6 క్వింటాళ్ళు కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎకరానికి 6 క్వింటాల్లను కొనుగోలు చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. గత 20 రోజు లుగా రైతులు కొనుగోలు కేంద్రానికి కందులను తీసుకు వస్తు న్నారన్నారు. గత ప్రభుత్వంలో ఎకరాలజీ ఆరు గంటలు కొను గోలు చేస్తే, నేడు ఎకరంకు 3, క్వింటాళ్ల 30 కిలోల మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నియోజకవర్గ అధ్యక్ష ులు వేల్పుల రాజు, నాయకులు హనుమంతు, పాల్గొన్నారు.

ఆమె కదా జగతికి కనిపించే బ్రహ్మ
అవని అంతా కొలిచేటి అపురూప అమ్మ
ఆ దేవుడి సృష్టిలో జీవరా సులెన్ని ఉన్న
అన్నింటికీ దైవము కనిపించే అమ్మ మిన్న
మహి పైన మహిళ యే మాధవుని రూపము
మహిమలన్ని తనవారికి అందించు దీపము
సెలవంటూ లేకుండా సేవలనే అందించగా
చేవ నంత మనకోసం అహర్నిశలు చిందించగా
కొమ్మలను కోతులనుపూజించు లోకము
కోర్కెలేవి తీర్చకుండ కల్గించకు శోకము
కరుణిస్తే దయామయి స్త్రీ మూర్తి ఎప్పుడూ
కనకదుర్గ లాగ మారితే కురిపించును నిప్పులు
అమ్మ అయినా ఆమె అయినా మన భావన నిలవాలి
అందరిలో ఆమె పైన ఘన సేవలు తెలపాలి
ఉత్సవాలు ఊరేగింపులు చేస్తే రాదు ఆమె విలువ
ఉర్వి పైన ఉన్నతంగా సమదృష్టి యే ఆమె నిలువ
ఇంటా బయట ఆమె తోటి పనిచేసే ప్రతి చోట
విలువనిస్తు మెద గాలి
విలువలతో కదలాలి
ఆమె అంటే ఆడది కాదనీ తెలియాలి
అడుగడుగున సుఖాల వస్తువన్న వీడాలి
నీ చెల్లి నీ తల్లీ నీ తరుణీ ఆమే గా
నీ బతుకును నీ మెతుకును అందించు ప్రేమే గా
మహిళలనేపుడూ చూ డకు జీవితాన తక్కువ
మరో సింగమై వేటా డును అడుగడుగున
తప్పకజి
మన అనే భావనే మహిళ కెపుడు రక్షణ
మంచి తో గౌరవిస్తే నీ ప్రగతికి ప్రేరణ



రచన చేర్యాల మూర్తి
9866202991
నవతెలంగాణ-చేర్యాల

రక్తదానం చేసి మానవత్వం చాటిన ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-సంగారెడ్డి



చౌటకూర్ మండాలానికి చెందిన ఓ మహిళా అనారోగ్యంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఆమెకు తప్పనిసరిగా రక్తం ఎక్కించాల్సి రావడంతో.. ఆమె కుటుంబ సభ్యులు వెంటనే సంగారెడ్డి బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణను సంప్రదిం చారు. ఆయన వెంటనే కోహిర్ మండలం గురుజ్జువాడలో సోషల్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న సీత జైపాల్‌కు ఫోన్ ద్వారా రక్తదానం గురించి విజ్ఞప్తి చేసా రు. దాంతో ఆయన వెంటనే స్పందించి.. సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణ మాట్లాడుతూ.. బీపీ, షుగర్, అనారోగ్య సమస్యలు లేని వారు 18 నుంచి 60 ఏండ్ల వరకు ఎవ్వరైనా రక్త దానం చేయడానికి అర్హులన్నారు. రక్తదానం ప్రతీ ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరు మూడు నెల లకు ఒక్కసారి రక్తదానం చేస్తే మరింత ఆరోగ్యంగా ఉంటారన్నారు. కాగా రక్త దానం చేసి ప్రాణదాతగా నిలిచినా జైపాల్‌కి బాధిత కుటుంబ సభ్యులు జహంగీర్, సలీం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంకు సిబ్బంది రాజు, బ్లడ్ డోనార్స్ క్లబ్ సభ్యుడు చింతల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రజలకు మెరుగైన వైద్యం.

నవతెలంగాణ- గజ్వేల్ : నరేంద్ర మోదీ పేద ప్రజలకు వైద్యం, విద్య అందాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన జన ఔషధి దివస్ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో అనంతరం జనరిక్ మెడికల్ షాప్‌ను సందర్శించి, జనరిక్ మందులపై అవగాహన కల్పించారు. ప్రజలకు తక్కువ ధరకు అత్యుత్తమమైన ఔషధాలు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రధాన్ మంత్రి భారతీయ జనౌషధి పరియోజన ప్రాముఖ్యతను ఆయన వివరించారు. . భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రతి ఒక్కరికి విద్యా వైద్యం అందాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రానికి ఎనిమిది నవోదయ పాఠశాలల ఏర్పాటు ఒక్కొక్క పాఠశాలకు రూ.500 కోట్లను రానున్న ఐదు విద్యా సంవత్సరాలకు కేటాయించడం జరిగిందన్నారు. మెడికల్ షాప్ నిర్వాకులు రమణాచారి, వినోదా ఫార్మసి, విజయ్, బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భైరి శంకర్ ముది రాజ్, బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, నలగామ శ్రీనివాస్, జస్వంత్ రెడ్డి, వెంకట్ రమణ, టేకులపల్లి రామ్ రెడ్డి, కుడిక్యాల రాములు, నత్తి శివకుమార్, శశిధర్ రెడ్డి, ఎల్కంటి సురేష్, గజ్వేల్ పట్టణ మండల అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, పంజల అశోక్ గౌడ్, కుకునూరు పల్లి మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, బిజెపి నాయకులు ఉప్పల మధుసూదన్, చేప్యాల వెంకటరెడ్డి, నాయిని సందీప్ కుమార్‌లు పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలని ధర్నా

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా దళిత గిరిజనులకు అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా రూ.12 లక్షలు వెంటనే అమలు చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని వెంటనే అమలు చేయాలని నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దళి తులను, గిరిజనులను మోసం చేసిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దళితులకు మూడు లక్షల చొప్పున అకౌంట్లో జమ చేయగా.. వాటిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం దుర్మార్గమన్నారు. కాగా అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. అనం తరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, విఠల్ రావు పటేల్, మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశు రాం, కౌన్సిలర్లు అభిషేక్ షెట్కార్,విఠల్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మున్సిపల్ కోఆప్షన్ గోపాల్, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఉ..
అన్నిటశక్తియే గలదు నాపర మాతృ్మలకైనగాని,లే
కున్నను శక్తిహీనులని కోరి వచించెను శంకరార్యుడే
పన్నగశాయికిన్ సిరియు, ఫాలవిలోచను కద్రిజాత,
బ్రహ్మన్నకు శారదాంబయును ప్రక్కన లేనిచొ వాసిలేదుగా!!
ఉ..
మానవజాతి బుట్టుటకు మార్గము స్త్రీయని సర్వ శాస్త్రముల్
పూనివచించు చుండగను బుద్ధిరవంతయు లేక మూఢు లై!!
మానము జెర్పజూతురిక, మ త్సర మెచ్చియు పాపచింతతో
మానకయున్న లోకముల మానిని శోకము మట్టు బెట్టదే!!
సీ..
మగువ చేయనిదేది మహిలోన లేదండి
నాటికి నేటికి ధాటిగాను!
భారతభూమిని పాలించిన మగువ
ఇందిరా గాంధికి నెవరు సాటి?
కాంతామణీ రత్న కస్తూరిబా బాయి!
సరివచ్చువారేరి క్ష్మాతలమున!
ఝాన్సిలక్ష్మీభాయి శత్రు సంహారిని విజ్ఞానమూర్తి సావిత్రిపూలె!
గీ..
మగువ మాంచాల సావిత్రి మదరు థెరిస!
కల్పనాచావ్ల, ఉష,మొల్ల ,కాకతీయ
రాణి రుద్రమ్మ యశ్విని, రమ్య చరిత!
ధీరవనితలు సమ్మక్క సార లమ్మ!
లాంటి వారంత స్త్రీలవారసులె కాదె!.

సహజకవి, అష్టావధాని బండకాడి అంజయ్య గౌడ్.
నవతెలంగాణ-తొగుట

తల్లి చెల్లి బిడ్డ ఆలిగా మహిళలు
పిలుపులోనవున్నబేధమేనుజి
జన్మనిచ్చు తల్లి శక్తిని పంచేటి
పాద వందనంబు పాటిగాను

ఆడబిడ్డలున్న అందమైనిల్లుండు
గల్లు గల్లు మోత గడపలోన
చదువు సంధ్యలందు సకలము చతురులై
నేటి మహిళకెవరు సాటి యిపుడు

ఉన్నతాన విద్య ఉద్యోగిగా సాగి
విజయమందు పడతి విజ్ఞురాలు
కష్టమెంతవున్న కన్నీరు దాచుతూ
కలిసిసాగు స్త్రీలు గడియ గడియ

ఓర్పు సహనశీలి నేర్పరి రారాణి
ఇల్లు చక్కదిద్దు యింతి యిలను
సకల గుణములున్న సాధ్వీత మాతల్లి
సకల మార్గదర్శి జాగృతంబు

ఉంద్రాళ్ళ రాజేశం, సిద్దిపేట.
నవతెలంగాణ-సిద్ధిపేట



కాపాడుకుందాం

రంగురంగుల లోకమని కలగనకు తల్లి
నువ్వు పిండంగా ఎదుగుతున్నప్పుడే
గండంగా భావిస్తారు ఇక్కడ
మొగ్గలోనే తుంచి వేసే వ్యూహం ఒకటి గీస్తరు
నిన్ను అవయవల కుప్పగా భావిస్తరు
పని యంత్రంగా చూసే వర్గం ఒకటి పుట్టుకొస్తది
పుట్టెడు హక్కులున్నా దిక్కులేని పక్షివి
ఆకాశంలో సగం నీవే
అవనిలో నీ ఆనవాలు మాయమవుతున్నది
అంగన్వాడీ నుండి అంతరిక్షం దాకా ఎదుగుతున్న
అసమానతల గీత చేరగడం లేదు
నేడు దినదినం నీ బతుకో గండం
నీవు లేకుంటే సృష్టికి లేదు ఆధారం
కనువిప్పు కలిగింది తల్లి
నిన్ను కాపాడుకుంటామని శపథం చేస్తున్నం



చెన్న రాజు
9908010610
నవతెలంగాణ- రాయపోల్

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





















నవతెలంగాణ-మిరుదొడ్డి

నేటి బాలలే రేపటి భారత బావిపౌరులో అని పాఠశాల ప్రిన్సిపాల్ నరసయ్య అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలోని భాగ్యలక్ష్మి విద్యాలయం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భాగ్యలక్ష్మి విద్యాలయంలో విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈవోగా వరుణ్ తేజ్, ఎంఈఓ గా సుబహాన్, ప్రధానోపాధ్యాయుడి గా వికాస్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హేమంత్ ,లిఖిత, అనన్య మనోహర్, ప్రణీత్, నిశ్చంత్, అభిరామ్ మొదలైనవారు కరస్పాండెంట్ లావణ్య ప్రిన్సిపాల్ రాచర్ల నరసయ్య, కరస్పాండెంట్ లావణ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శ్రీదేవి, సులోచన, ఇర్షాన, ఫామినా, భాగ్యలక్ష్మి, లావణ్య, నవనీత మరియు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండలం మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల అంగడికిష్టాపూర్‌లో స్వయంపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈవోగా కిరణ్ కుమార్ ఎంఈఓ గా నోవా , ప్రధానోపాధ్యాయులుగా ధీరజ నిర్వర్తించారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చేలా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా చక్కని ప్రదర్శన కనబరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హారిక , సంతోషమాత , చిన్ని కృష్ణ ,నవీన, నికిత, శ్రావణి, అనూష, కనక లక్ష్మి, చందన, విద్యార్థులు, తదితరులున్నారు

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోకల రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు వారి తోటి చదువుకున్న విద్యార్థులకు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించినట్లు ఆయన తెలిపారు. డీఈవోగా.ప్రణయ్, ఎంఈఓ. భువనేశ్, ప్రధానోపాధ్యాయులుగా . కోవిధ ఉపాధ్యాయులుగా సహస్ర,, ఆశిత, కీర్తిప్రియ, స్పందన, సాహితి, అర్మీన్, చైత్ర, నిత్యశ్రీ, అవంతిక, సాత్విక, కృపాసన, అస్మా, వర్షిత్, సాత్విక్, భవేష్ , అక్షిత్ తేజ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్, ఉపేందర్, విష్ణుమూర్తి, రాజమల్లు, ఝాన్సీ, లు పాల్గొన్నారు.

నవతెలంగాణ -రాయపోల్

విద్యార్థులు స్వీయ అనుభవం ద్వారా ఎంతో నైపుణ్యతను సాధిస్తారని ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి మిగతా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారని అప్పాయిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు తరగతి గదులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను వింటూ విద్యార్థులు పాఠ్యాంశాలపై దృష్టి సాధించారు. కాగా ఒకరోజు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బాధ్యతలను స్వీకరించడంతో విద్యార్థులు ఎంతో సంతోషంగా పాఠశాలకు వచ్చి వారి వారి విద్యాబోధనలను తోటి విద్యార్థులకు అందజేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈవో సహస్ర, ఎంఈఓ సాకేత్, ప్రధానోపాధ్యాయులు పవన్ ఒకరోజు విధులు నిర్వహించారు. మిగత ఐదవ తరగతి విద్యార్థులు మైథిలి, స్వామి, సందీప్ ఉపాధ్యాయులుగా వృత్తి బాధ్యతలను తోటి విద్యార్థులకు విద్యాబోధన అందించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు పరీక్షల సమయంలో సెల్ ఫోన్లకు టీవీలకు దూరంగా ఉండి కష్టపడి చదువుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తుల కలలను నెరవేర్చాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు

ములుగు మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, క్షీరసాగర్‌లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం జరిపారు. అందులో భాగంగా హర్షవర్ధన్ డీఈవో గా హరి ప్రియ, ఎంఈఓ గా, మేఘన హెచ్ఎంగా, ఉపాధ్యాయులుగా అక్షర, శ్రావ్య, రేవతి, భానుశ్రీ, లాస్య, భవ్య, దీపక్, మనోజ్, ఋషిక్, రాజు, నరేష్ వ్యవహరించారు. హెడ్ మాస్టర్ ఉజ్వల నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తును తీర్చి దిద్దే ఉపాధ్యాయులని ఇట్టి అవకాశమును వినియోగించుకున్న విద్యార్థులని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని పెద్దరాజుపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు ఉత్సాహంగా విద్యను బోధించారు. ఈ కార్యక్రమంలో కడవేర్గు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లి రాజు, ఉపాధ్యాయులు రాములు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ అంకని భారతి, అంగన్వాడి టీచర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

నవతెలంగాణ -నంగునూరు

విద్యార్థులు చిన్నప్పటినుండే చక్కగా చదువుకొని తమ భవిష్యత్తు నిర్మించుకోవాలని మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి సూచించారు. శుక్రవారం నంగునూరు మండలం గట్ల మల్యాల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. నంగునూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి మాట్లాడారు.డీఈవో గా ఆరిఫ్, ఎంఈఓ గా సాయి ప్రకాష్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా పవన తనయ, ప్రధానోపాధ్యాయులు గా ఆకాంక్ష, ఉపాధ్యాయులు గా నిహారిక ,శ్రీనిత్య, జెస్సికా, అశ్విని, అనూష, ఇందు, నవనీత, రిషికలు వ్యవహరించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం వెంకట్, గడీల శ్రీకాంత్, అన్నపూర్ణ లావణ్య, శృతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాణి పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

మండల కేంద్రంలోని కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా హారిక, ఎం ఈ ఓఅవంతి, డి ఈ ఓ గా. లోకేష్ మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి బచ్చలి సత్తయ్య మాట్లాడుతూవిద్యార్థులు ప్రాథమిక స్థాయినుండే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యం, సంభాషణ, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడుతాయన్నారు. పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు శ ఇందిర ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, స్వరూప రాణి, రామచంద్రం, శంకరయ్య,నాగరాణి , ప్రియ లు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, బహుమతులు అందజేశారు. అలాగే మండలంలోని లకుడారం ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులు స్వయం పాలన దినోత్సం నిర్వహించారు.కార్యక్రమంలో ఎంఇఓ సత్తయ్య పాల్గొని విద్యార్థులను అభినందించారు. హెచ్ఎంగా సందీప్, డీఈఓ జస్సిక, ఎంఇఓ కృష్ణవేణి వ్యవహించారు. ప్రధానోపాధ్యాయులు ముక్తేందర్ రెడ్డి,ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి,సదానందం వేణుగోపాల్ లు పర్యవేక్షించి బహుమతులు అందచేశారు. కొండపాక మండలం దమ్మక్క పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం నిర్వహించారు విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈవోగా వెళికట్టె నక్షత్ర, ఎంఈఓగా తోకల దిలీప్, ప్రధానోపాధ్యాయులుగా సాహిత్య ఉపాధ్యాయులుగా ప్రవర్దిని, లాస్య, శ్రీవాణి, పల్లవి, అభినవ్, ఉదయ్, భాను ఉపాధ్యాయులుగా పిఈటీ గా వంశీ, సహాయకుడుగా రిషిత్ వ్యవహరించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి పెద్ది విఠల్ పాల్గొని విద్య ప్రాముఖ్యతను తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నర్రా రామచంద్రారెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నవతెలంగాణ -దుబ్బాక

దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ అబ్బురపరిచారు. ఈ సందర్భంగా హెచ్ఎం పెంటం నవీన్ రాజ్ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, లక్ష్మి, పలువురు పాల్గొన్నారు.

గంబీర్‌పూర్‌లో ..

విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని హెచ్ఎం గణపతి ఆకాంక్షించారు. శుక్రవారం దుబ్బాక మండల పరిధి గంభీర్ పూర్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎండీ.షరీఫ్,పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.